

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

## 176 రోజులకానికి చంద్రబాబు?

# ఉప ముఖ్యమంత్రి పవన్‌కు ఐదు ప్రధాన శాఖలు

- మిత్రపక్షాలకు సముచిత స్థానం కల్పించిన చంద్రబాబు
- యువనేత లోకేష్‌కు విద్య (హెచ్‌ఆర్‌డి), ఐటీ, ఆర్టీజీ
- అచ్చెన్నకు వ్యవసాయం, పయ్యావుల కేశవ్‌కు ఆర్థికం
- వంగలపూడికి హోం.. నాదెండ్లకు పౌరసరఫరాలు
- అనగానికి రెవిన్యూ, నిమ్మలకు జలవనరులు
- సీనియర్లకూ, కొత్తవారికీ తగువిధంగా శాఖలు
- మంత్రులకు శాఖలు కేటాయించిన చంద్రబాబు



డిప్యూటీ సీఎం పవన్‌కు
## చంద్రబాబు శుభాకాంక్షలు

## మీతో కలిసి పనిచేయడం గొప్ప గౌరవం




ప్రత్యేక హోదా కోసం ఈసారైనా
## వైసీపీ కేంద్రం మెడలు వంచుతుందా?

- గత లోక్‌సభలో ప్రత్యేక హోదా పేరుతో వైసీపీకి 22 సీట్లు
- మోదీ మెజార్టీతో మెడలు వంచలేకపోయామన్న జగన్‌రెడ్డి
- ఈ లోక్‌సభలోనూ ఎన్డీయేకు స్పష్టమైన మెజార్టీ
- రాష్ట్రంలో తమ మద్దతే కీలకం అన్న వైసీపీ



ప్రజలకు మెరుగైన సేవలందించే అవకాశం ఇచ్చారు : లోకేష్

రైతన్నకు సేవ చేసే భాగ్యం కల్పించారు: అచ్చెన్నాయుడు

3

మంత్రివర్గ కూర్పు బాగుంది: యనమల

పోలీసు వ్యవస్థలో మార్పు తీసుకొస్తాం: అనిత

వైసీపీ నేతల దోపిడీపై విచారణ జరిపిస్తాం: కొల్లు

సంపద సృష్టి పేరుతో పన్నులు వేయబోం: పయ్యావుల

6

బాధ్యతలు చేపట్టిన మంత్రి కొలుసు

7

రెండున్నరేళ్లలో అమరావతి నిర్మాణం: మంత్రి నారాయణ

8

## ఆరుద్రకు ముఖ్యమంత్రి అభయం!

- ఆరుద్ర కుమార్తె ఆరోగ్య ఖర్చులకు రూ.5 లక్షలు సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు, పెన్షన్ పై హామీ

3

మంత్రి పదవులు రాని నేతల సేవలు మరోరకంగా వినియోగించుకుంటాం - చంద్రబాబు



## పల్లా చేతికి పగ్గాలు?

7

అధికారం కోల్పోయినా ఆగని వైసీపీ హింసాకాండ

7

చైతన్యరథం

# ఉప ముఖ్యమంత్రి పవన్‌కు ఐదు ప్రధాన శాఖలు

- మిత్రపక్షాలకు సముచిత స్థానం కల్పించిన చంద్రబాబు
- యువనేత లోకేష్‌కు విద్య (హెచ్‌ఆర్‌డి), ఐటీ, ఆర్టీజీ
- అచ్చెన్నకు వ్యవసాయం, పయ్యావుల కేశవ్‌కు ఆర్థికం
- వంగలపూడికి హోం.. నాదెండ్లకు పౌరసరఫరాలు
- అనగానికి రెవిన్యూ, నిమ్మలకు జలవనరులు
- సీనియర్లకూ, కొత్తవారికీ తగువిధంగా శాఖలు
- మంత్రులకు శాఖలు కేటాయించిన చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా కొలువైన మంత్రివర్గంలో ఎవరికి ఏయే శాఖలన్న ఉత్కంఠకు తెరదించుతూ శుక్రవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు శాఖల కేటాయించారు. కూటమి భాగస్వామ్యపక్షాలైన జనసేన, బీజేపీలకు శాఖల కేటాయింపులో సముచిత స్థానాన్ని కల్పిస్తూ.. కూటమి గౌరవాన్ని ఇనుమడింప చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవితోబాటు ఐదు కీలక శాఖలకు కేటాయించడం ద్వారా కేబినెట్‌లో పవన్ ప్రాధాన్యతను చెప్పకనే చెప్పారు. అదే పార్టీనుంచి మంత్రివర్గంలోకి తీసుకున్న మరో ఇద్దరికీ ప్రాధాన్యత కలిగిన శాఖలిస్తూనే.. బీజేపీనుంచి మంత్రి వర్గంలోకి తీసుకున్న సత్యకుమార్ యాదవ్‌కూ ప్రాధాన్యత కలిగిన శాఖనిచ్చారు. ఇప్పటికే మంత్రివర్గంలో యువరక్తానికి చోటిచ్చిన చంద్రబాబు, తొలిసారి మంత్రులైన వాళ్లకూ తగు ప్రాముఖ్యతనిచ్చారు. మొత్తంమీద శాఖల కేటాయింపులో సానుకూలత మెచ్చదగ్గదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఎవరెవరికి ఏయే శాఖలు..?

సాధారణ పరిపాలన, శాంతిభద్రతలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, మంత్రులకు కేటాయించని ఇతర శాఖలను చంద్రబాబు తన వద్ద అట్టేపెట్టుకున్నారు. మిత్రపక్షమైన జనసేన అగ్రనేత పవన్‌కల్యాణ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ - పర్యావరణం, శాస్త్ర సాంకేతికత శాఖలను కేటాయించారు. యువనేత, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు విద్య (మానవ వనరుల అభివృద్ధి), ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్; ఆర్టీజీ (రియల్ టైం గవర్నెన్స్) శాఖలను కేటాయించారు. జగన్ లోపభూయిష్ట విధానాలతో భ్రష్టుపట్టిన విద్యాశాఖను గాడిన పెట్టే బృహత్తర బాధ్యత యువనేత లోకేష్‌కు అప్పగించినట్టయ్యింది. అలాగే, గత ఐదేళ్ల జగన్ రాక్షస పాలనలో ఎన్నో ఆటుపోట్లు, అవమానాలను భరిస్తూ పార్టీ కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన వంగలపూడి అనితకు కీలకమైన హోంశాఖ దక్కింది. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళకు హోంశాఖను కేటాయించి దళితుల ప్రాధాన్యతను పెంచారు చంద్రబాబు. అదేవిధంగా కష్టకాలంలో అటు అసెంబ్లీలోనూ, ఇటు బయటా పార్టీకోసం శ్రమించి, పాపులర్ లీడర్‌గా, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గుర్తింపు తెచ్చుకున్న నిమ్మల రామానాయుడుకి జలవనరుల శాఖను కేటాయించారు. వ్యవసాయాధార ప్రాంతమైన రాష్ట్రంలో నీటిపారుదల రంగాన్ని అభివృద్ధి చేసి వృద్ధిరేటు పెంపునకు బాటలు వేయాలన్న ఆలోచన ముఖ్యమంత్రిది. అంతటి ప్రాముఖ్యత కలిగిన శాఖ కష్టించే తత్వమున్న నిమ్మలకు దక్కడం సముచితమే.

### అన్నదాతల బాధ్యత అచ్చెన్నది

తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడికి వ్యవసాయ శాఖను కేటాయిస్తే; పార్టీ సీనియర్ నాయకుడు, అనంతపురం జిల్లా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆర్థిక శాఖను కేటాయించారు. గతంలో వైసీపీ హయాంలో పయ్యావుల ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా పనిచేసిన అనుభవముంది. అదేవిధంగా సుదీర్ఘ కాలం రాజకీయాల్లోనూ ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తి అవగాహనవున్న పయ్యావులకు ఆర్థిక శాఖతోపాటు ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల బాధ్యతలు అప్పగించడంపై హర్షం వ్యక్తమవుతోంది.

### వైసీపీనుంచి వచ్చినా....

వైసీపీనుంచి వచ్చిన సీనియర్ నాయకుడు, నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికి దేవాదాయ శాఖను కేటాయించారు. రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి జమానాలో ఆర్థికమంత్రిగా చేసిన అనుభవం ఉన్నప్పటికీ, నవ్యాంధ్రను ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ సంకల్పం నేపథ్యంలో.. ఆనంకు దేవాదాయ శాఖను అప్పగించారు. అలాగే, వైసీపీనుంచి ఎన్నికలకు ముందు జంప్ చేసి టీడీపీ బాటపట్టిన కొలుసు పార్థసారథికీ.. చంద్రబాబు ప్రాధాన్యమున్న పదవినే అప్పగించి, తారతమ్యాలు చూపని కేబినెట్‌గా ప్రతిష్ట పెంచారు. కొలుసుకు గృహనిర్మాణంతోబాటు సమాచార శాఖను అప్పగిస్తూ.. రానున్న ఐదేళ్లలో పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామన్న చంద్రబాబు హామీని సాకారం చేసే అవకాశం కల్పించారు.

మిత్రపక్షమైన జనసేన నుంచి నాదెండ్ల మనోహర్‌కు ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖను; కందుల దుర్గేష్‌కు పర్యాటక, సాంస్కృతికం, సినిమాటోగ్రఫీ శాఖలను కేటాయించారు. మరో మిత్రపక్షమైన బీజేపీనుంచి సత్యకుమార్ యాదవ్‌కు ఆరోగ్యం, కుటుంబ వైద్యం మరియు వైద్య విద్యను కేటాయించారు.

ఇక తెలుగుదేశం నుంచి అనగాని సత్యప్రసాద్‌కు రెవిన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్; కొల్లు రవీంద్రకు గనులు, భూగర్భ శాఖ, అబ్కారీ శాఖలను కేటాయించారు. పొంగూరు నారాయణకు మరోసారి పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ; పార్టీ సీనియర్ ఎన్ఎండి ఫరూక్‌కు లా మరియు జస్టిస్, మైనారిటీ సంక్షేమం; డోలా బాలవీరాంజనేయ స్వామికి సాంఘిక సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం, సచివాలయం, విలేజ్ వలంటీర్; గొట్టిపాటి రవికి కీలకమైన విద్యుత్ శాఖను కేటాయించారు. బీసీ జనార్థన్‌రెడ్డికి రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు; టీజీ భరత్‌కు పరిశ్రమలు మరియు వాణిజ్యం, ఆహారశుద్ధి; ఎస్ సవితకు బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్; వాసంశెట్టి సుభాష్‌కు కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవలు; కొండపల్లి శ్రీనివాస్‌కు ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత- సంబంధాలు; ఎం రాంప్రసాద్ రెడ్డికి రవాణా; యువజన క్రీడా శాఖలు కేటాయించారు.

# జర్మనీలో ఘనంగా విజయోత్సవ వేడుకలు



జర్మనీ: ఏపీలో విధ్వంసకర, నియంత పాలనను అంతమొందించినందుకు గాను జర్మనీలోని ఫ్రాంక్‌ఫోర్ట్‌లో ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మతో పాటు జర్మనీ ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావలి గ్రీష్మ మాట్లాడుతూ.... ఈ ఎన్నికల్లో ఎన్ఆర్ఐలు టీడీపీ విజయ కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఎన్నికల ముందు కొన్ని నెలల పాటు ఉద్యోగాలు, కుటుంబాల్ని వదలి రాష్ట్రంలోనే ఉంటూ పార్టీ కోసం పనిచేసిన తీరు అభినందనీయమన్నారు. నియంత జగన్ రెడ్డి సామ్రాజ్యాన్ని నేలమట్టం చేసిన యోధుడు మన అధినేత నారా చంద్రబాబు నాయుడు. ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో కేవలం 23 స్థానాలకు పరిమితమైన దశ నుంచి జగన్ వంటి అరాచక, విధ్వంసకర పాలకుడికి ఎదురొడ్డి పోరాడి అద్భుత, అసాధారణ విజయాన్ని మనకు అందించిన ఘనత చంద్రబాబుదే. అభివృద్ధి, సంక్షేమం రెండూ జరగాలని ఆయన కోరుకుంటారు. కేవలం రాష్ట్రాభివృద్ధి చెందితే సరిపోదని దేశం కూడా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షిస్తారు. 2014లో ఒకవైపు విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తూ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను అందించిన దార్శనికుడు చంద్రబాబు. 2019లో తెలుగు ప్రజలు చేసిన ఒక్క తప్పిదానికి ఐదేళ్ళ ఏపీ అంధకారంలో మగ్గిపోయింది. నవరత్నాల పేరుతో జనం కళ్లుగప్పి ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌లో ఇష్టారాజ్యంగా జగన్ రెడ్డి ప్రభుత్వం దోచుకుంది. రాష్ట్రానికి కొత్తగా ఒక్క పరిశ్రమను తీసుకురాకపోగా ఉన్న పరిశ్రమలను తరిమేశారు. సంక్షేమ పథకాలను అందించకుండానే అందినట్లు చూపించి అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టేసిన ఘనత జగన్ రెడ్డిది. జగన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని భరించలేని ప్రజలు జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని చావు దెబ్బ కొట్టారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారు. 11 సీట్ల నుంచి తిరిగి పుంజుకోవడానికి జగన్ రెడ్డి ఏమీ చంద్రబాబు కాదు. 2019లో 175కి కేవలం 23 సీట్లు నెగ్గాం. ఇక టీడీపీ పని అయిపోయిందని ఎవరెవరో విశ్లేషణలు ఇచ్చారు. కానీ ఈ ఎన్నికల్లో 164 సీట్లు గెలిచి అఖండ విజయాన్ని సాధించాం.

ఈ విజయంలో టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కూడా కీలకపాత్ర పోషించడం హర్షణీయం. ఈ విజయం అందరిది. జగన్ ప్రభుత్వంలా హింసా, విద్వేష రాజకీయాలు, పగలు, ప్రతీకారాలు తీర్చుకునే నీచ ప్రభుత్వం మనది కాదు. అటువంటి వాటిని చంద్రబాబు ప్రోత్సహించరు కూడా. దేశాభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజా సంక్షేమమే ఆయనకు ముఖ్యం. రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న పోరాటంలో మనం కూడా మనవంతు పాత్రను పోషించుదామని గ్రీష్మ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్ఆర్ఐ కోర్ కమిటీ సభ్యులు కుర్ర పవన్, బత్తుల శివ, కొర్రపాటి సుమంత్, దాసరి వంశీ, మద్దిపట్ల తిట్టు, కోనేరు నరేష్, కుడితిపూడి శ్రీకాంత్, కంద్ర వెంకట్, మిక్కిలినేని అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుద్రకు ముఖ్యమంత్రి అభయం!





- సీఎంను కలిసిన కాకినాడకు చెందిన బాధిత మహిళ
- తనను కలవడానికి ప్రయత్నిస్తోందని తెలిసి సచివాలయానికి పిలిపించి మాట్లాడిన చంద్రబాబు
- ఆరుద్ర కుమార్తె ఆరోగ్య ఖర్చులకు రూ.5 లక్షలు సాయం ప్రకటించిన సీఎం, పెన్షన్ పై హామీ

అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో వేధింపులకు గురైన కాకినాడకు చెందిన ఆరుద్ర అనే మహిళకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. వెలగ పూడి సచివాలయంలో శుక్రవారం సీఎం చంద్ర బాబును ఆరుద్ర తన కుమార్తెతో వచ్చి కలిశారు. ఆరుద్ర గత ప్రభుత్వ హయాంలో తాను ఎదుర్కొన్న సమస్యలు, వేధింపులను ముఖ్యమంత్రికి వివరించా రు. తన కుమార్తె సాయిలక్ష్మీ చంద్రకు వెన్నులో కణితి ఏర్పడటంతో తీవ్ర అనారోగ్యం పాలయ్యిం దని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వ హయాంలో బిడ్డ వైద్య ఖర్చుల కోసం తన ఆస్తులు అమ్ముకునే ప్రయత్నంలో తనకు ఎదురైన కష్టాలను ఆమె వివరించారు. అమలాపురంలో తన స్థలం విక్రయించుకునే విషయంలో ఇప్పటికీ ఇబ్బందుల కు గురి చేసి కోర్టుల చుట్టూ తిప్పుతు న్నారని సీఎం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుద్ర సమస్యలపై స్పందించిన సీఎం... ఆమె కుమార్తె సాయిలక్ష్మీ చంద్రకు రూ.5లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ప్రతి నెలా రూ.10 వేల పెన్షన్ అందించనున్నట్లు తెలిపారు. కోర్టులో ఉన్న స్థల వివాదంపై ప్రభుత్వ పరంగా ఎంత వరకు సాయం చేయవచ్చు అనేది కూడా పరిశీలించి అండగా ఉంటామని ముఖ్యమంత్రి తెలిపారు. చంద్రబాబు గెలుపుతో తన కష్టాలు తీరిపోయినట్లు అనిపించిందని... ఇప్పుడు ఎంతో ధైర్యంగా ఉందని ఆమె భావోద్వేగానికి గురయ్యారు. సీఎం ఇచ్చిన భరోసాతో ఆరుద్ర సంతోషం వ్యక్తం చేశారు. గతంలో తన సమస్యను అప్పటి సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లేందుకు తాడేపల్లి క్యాంపు కార్యాలయం వద్ద ప్రయత్నించగా స్పందించలేదని ఆమె అన్నారు. పైగా ఎదురు కేసులు పెట్టి, వివాదాలు సృష్టించి తనను మానసిక హింసకు గురిచేశారని...పిచ్చిదాన్ని అనే ముద్ర వేశారని ఆరుద్ర కన్నీటిపర్యంతం అయ్యారు. ఆరుద్ర కష్టాలు విన్న ముఖ్యమంత్రి...ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని ఆమెకు హామీ ఇచ్చారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

*ప్రజాపాలనా శకానికి నాంది పలుకుతామన్న సీఎం*



అమరావతి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నియమితులైన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ మంత్రులకు శుక్రవారం చంద్రబాబు శాఖలు కేటాయించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎక్స్‌లో స్పందించారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా నూతన మంత్రుల పనితీరు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో కొత్త అధ్యాయం మొదలవుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నియమితులైన పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు. ఏపీ క్యాబినెట్ లోని మంత్రులందరికీ శాఖలు కేటాయించాం. వారందరికీ కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. మేం అందరం కలిసి రాష్ట్ర ప్రజలకు సేవ చేస్తామని, ప్రజా పాలనా శకానికి నాంది పలుకుతామని ప్రతిజ్ఞ చేశాం. మంత్రులుగా పోర్ట్ ఫోలియోలు అందుకున్న మీరు మన ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేస్తారని గట్టిగా నమ్ముతున్నాను. ఈ పవిత్రమైన బాధ్యతలతో కూడిన ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్న మీకందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## పేదలపై ప్రేమ చూపడమంటే ఇలా...

*-సంక్షేమ సారథి చంద్రబాబు*

*-పెన్షన్ పెంపుపై లోకేష్ స్పందన*



అమరావతి (చైతన్యరథం): సంక్షేమ సారథి చంద్రబాబు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కొనియాడారు. ఒక్క సంతకంతో రూ.3 వేల వృద్ధాప్య పెన్షన్ రూ.4 వేలకు పెంచారన్నారు. దివ్యాంగుల పెన్షన్ రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారికి ఇచ్చే పెన్షన్ ను రూ.5వేల నుండి రూ.15 వేలకు పెంచారు. కిడ్నీ బాధితుల పెన్షన్ ను రూ.5 వేల నుండి రూ.10 వేలకు పెంచారు. ఇదీ సంక్షేమం అంటే... ఇదీ పేదలపై ప్రేమ చూపడం అంటే. ఒకాయన ముక్కుతూ మూలుగుతూ దశల వారీగా వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు తీసుకున్నాడని జగన్‌నుద్దేశిం చి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## వర్ల రామయ్యను కలిసిన మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లా పెనుగొండ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిచిన మొదటిసారే మంత్రిపదవి చేపట్టిన సంజీవరెడ్డిగారి సవిత శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయానికి విచ్చేసి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య ఆమెను దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు గురుతరమైన బాధ్యతను అప్పగించారని, మంత్రిగా రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని మంత్రి సవితకు వర్ల సూచించారు. రాజకీయంగా ప్రజా సేవలో తరించి.. ప్రజల మనసులు, మన్ననలు చూరగొనాలని సూచించారు. మునుముందు రాజకీయంగా మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు మంత్రులుగా బాధ్యతలు చేపట్టడం గర్వకారణమన్నారు. మహిళా లోకానికి మంచి చేసి, మహిళాభివృద్ధికి తోడ్పడాలని మంత్రి సవితకు వర్ల రామయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించే అవకాశం ఇచ్చారు

*- సీఎం చంద్రబాబుకు మంత్రి లోకేష్ ధన్యవాదాలు*



అమరావతి (చైతన్యరథం): హెచ్ఆర్‌డి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ శాఖల మంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. గత అనుభవం నేర్పిన పాఠాలతో ఇప్పుడు మరింత సమర్థవంతంగా పనిచేస్తానని ఒక ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు.

నాడు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పల్లె సేవే పరమాత్ముడి సేవ అని భావించి గ్రామాల రూపురేఖలు మార్చాను. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా అనేక కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాను. యువగళం పాదయాత్రలో కేజీ నుండి పీజీ వరకూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తానని హామీ ఇచ్చాను. స్టాన్‌ఫోర్డ్‌లో చదువుకున్న నాకు గ్రామీణ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే అవకాశం రావడం ఒక పవిత్రమైన బాధ్యతగా స్వీకరిస్తున్నాను.

ఉద్యోగాల కల్పనకు ఇతర రాష్ట్రాలతో తీవ్రంగా పోటీ పడతామన్నారు. రాష్ట్రానికి ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తీసుకొచ్చి వలస వెళ్లిన యువతకు స్థానికంగానే ఉద్యో గావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. పరిశ్రమల్లో ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయటం, రాష్ట్రానికి ఐటీ పరిశ్రమలు తీసుకు రావటం, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తానని లోకేష్ స్పష్టం చేశారు.

# రైతన్నకు సేవ చేసే భాగ్యం కల్పించారు

- సీఎం చంద్రబాబుకి అచ్చెన్నాయుడి కృతజ్ఞతలు
- వ్యవసాయాభివృద్ధికి పాటుపడతా, రైతన్నలకు అండగా నిలుస్తానని స్పష్టీకరణ



అమరావతి(చైతన్యరథం) తనపై నమ్మకంతో అత్యంత కీలకమైన వ్యవసాయశాఖ మంత్రిగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడికి రాష్ట్ర వ్యవసాయశాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధకశాఖల మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు సేవచేసే అవకాశం కల్పించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. తనకు చంద్ర బాబునాయుడు అప్పగించిన బాధ్యతను అంతః కరణ శుద్ధితో నిర్వహించి ప్రతిక్షణం రైతన్నల సంక్షేమానికి, రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభు త్వం వ్యవసాయశాఖను భ్రష్టుపట్టించింది. రానున్న 5 ఏళ్లలో రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి పాటు పడతాం. విత్తనం నుంచి విక్రయం వరకు రైతన్న లకు అన్ని విధాలా అండగా నిలబడతాం. రైతుల ఆదాయం పెంపొందించేందుకు కృషి చేస్తా. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అందించిన సబ్సిడీ యంత్రాలు, యంత్ర పరికరాలు, మైక్రో ఇరిగేషన్ వంటి అన్ని పథకాలు పునరుద్ధరిస్తాం. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

చైతన్యరథం

## మంత్రి పదవులు రాని నేతల సేవలు మరోరకంగా వినియోగించుకుంటాం: చంద్రబాబు



అమరావతి: మంత్రి పదవులు దక్కని సీనియర్ నాయకుల సేవలను మరో రూపంలో వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. టీడీపీ సీనియర్ నేతలు పలువురు శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిశారు. మంత్రి వర్గం కూర్పు చేసిన విధానాన్ని చంద్రబాబు వారికి వివరించారు. మంత్రివర్గంలో చోటు దక్కని వారి సేవలను మరో రూపంలో వినియోగించుకుంటామని సీఎం స్పష్టం చేశారు. కాగా తమకు కేటాయించిన శాఖలపై మంత్రులు అనిత, నిమ్మల రామానాయుడు, సత్యకుమార్.. సీఎంని కలిసి సంతోషం వ్యక్తం చేశారు. తనకు హోం శాఖ కేటాయించినందుకు అనిత ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మంత్రులుగా సమర్థవంతంగా పనిచేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, నక్కా ఆనందబాబు, తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు

## వైసీపీ నేతల దోపిడీపై విచారణ జరిపిస్తాం

- నాసిరకం మద్యాన్ని అరికడతాం
- ప్రజలకు అందుబాటులో ఉండేలా ఇసుక విధానం
- ఎక్సైజ్, మైనింగ్ మంత్రి కొల్లు వెల్లడి



అమరావతి: మద్యం, మైనింగ్‌లో వైసీపీ నేతల దోపిడీపైనా, సహకరించిన అధికారులపైనా విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. తన మీద నమ్మకం ఉంచి రెండు కీలక శాఖలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. శాఖల కేటాయింపు అనంతరం శుక్రవారం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం, ఇసుక మాఫియా దోచుకున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార వ్యవస్థలను కూడా పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. డిస్టిలరీలు, మద్యం కంపెనీలు మొత్తం వైసీపీ నేతలకే ఇచ్చారని చెప్పారు. నాసిరకం మద్యంతో పేదల జీవితాలతో వైసీపీ నేతలు ఆడుకున్నారని ధ్వజమెత్తారు. గంజాయిని కూడా విచ్చల విడిగా రవాణా చేయించారని విమర్శించారు. ఇసుక నిలిపివేసి నిర్మాణ రంగాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. లక్షల మంది కార్మికులు పొట్ట కొట్టారన్నారు. ఇసుక దోపిడీతో కోట్లు దోచుకుని ప్రజలకు కన్నీళ్లు మిగిల్చారని విమర్శించారు. వైసీపీ నేతల అవినీతి, అక్రమాలపై, సహకరించిన అధికారులపై విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏపీలో నూతన మద్యం పాలసీతో నాసిరకం మద్యం లేకుండా చేస్తామని అన్నారు. గంజాయి రవాణా పూర్తిగా అరికడతామన్నారు. ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండే విధంగా ఇసుక పాలసీ ఉంటుందని స్పష్టం చేశారు. చంద్రబాబు సారథ్యంలో సుపరిపాలనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## సంపద సృష్టి పేరుతో పన్నులు వేయబోం: పయ్యావుల



అమరావతి: ఇటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూనే అటు సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి ప్రజల తరఫున మాట్లాడాలని తాను కోరుకుంటున్నట్టు వ్యాఖ్యానించారు. ఆర్థికమంత్రిగా ప్రకటించిన అనంతరం శుక్రవారం పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షం ఉండాల్సిన అవశ్యకత ఉందన్నారు.

చంద్రబాబు ఒత్తిడిలో ఉన్నప్పుడే ఆయనలో నిజమైన స్ఫూర్తి బయటకు వస్తుందని కేశవ్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రతిపక్షం మొత్తాన్ని సస్పెండ్ చేసి చంద్రబాబు ఒక్కరినే అసెంబ్లీలో ఉంచారని ఆయన గుర్తుచేశారు. అప్పుడే చంద్రబాబులో ఉన్న ఫైటింగ్ స్పిరిట్ బయటకు వచ్చిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ఖజానా ఎంత ఉందో తాము ఇంకా చూడాల్సి ఉందన్నారు.

వైసీపీ ఐదేళ్ల పాలనలో నిధుల మళ్లింపు, భవిష్యత్ ఆదాయం తాకట్టు వంటి అనేక అవకతవకలు జరిగాయని పయ్యావుల అన్నారు. కాగ్ కూడా ఈ మేరకు నివేదిక ఇచ్చిందని, సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. సంపద సృష్టి పేరుతో ప్రజలపై అదనపు పన్నులు వేసేది లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు బ్రాండ్‌తో పరిశ్రమలు, ఐటీ కంపెనీలను ఏపీకి తీసుకువస్తామని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## మీతో కలిసి పనిచేయడం గొప్ప గౌరవం

### - సీఎం చంద్రబాబుకు పవన్ కృతజ్ఞతలు



అమరావతి: ఏపీ క్యాబినెట్‌లో జనసేనాని పవన్ కల్యాణ్ కు డిప్యూటీ సీఎం పదవితో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా,పర్యా వరణం,అడవులు,సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలు కేటాయించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు సీఎం చంద్ర బాబు శుభాకాంక్షలు తెలిపారు. దీనిపై పవన్ కల్యాణ్ స్పందించి వినమ్ర పూర్వకంగాబదులిచ్చారు. హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు అని ఎక్స్‌లో పవన్ పోస్ట్ చేశారు. ఇతర మంత్రివర్గ సహచరులతో కలిసి సీఎం చంద్రబాబు క్యాబినెట్లో పనిచేసే అవకాశం దక్కడం గౌరవంగా భావిస్తున్నాను. ఎన్డీయే అగ్రనాయకత్వం మార్గదర్శనంలో, మా మంత్రివర్గ సమష్టి కృషితో సమాజంలోని అన్ని వర్గాలకు పురోగతి, సంక్షేమంతో కూడిన సమగ్రాభివృద్ధి అందించడానికి పాటుపడతాం. ఈ సందర్భంగా చంద్రబాబుకి కూడా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. శక్తిమంతమైన, సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాకారం చేయాలన్న మన విజన్ కోసం మీతో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నానని పవన్ కల్యాణ్ వివరించారు.

## పోలీసు వ్యవస్థలో మార్పు తీసుకొస్తా

- అక్రమ కేసులన్నింటినీ సమీక్షిస్తాం
- స్పష్టం చేసిన హోంమంత్రి అనిత



అమరావతి: పోలీసు వ్యవస్థలో మార్పు తీసుకు వస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. చంద్ర బాబు పాలన అంటేనే శాంతిభద్రతలు పూర్తి స్థాయిలో ఉంటాయనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు.కొంతమంది పోలీసు అధికారులు పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. మార్పు రాకపోతే తామే మారుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఉండబోవు, వారు స్వేచ్ఛగా తిరగవచ్చని అన్నారు. హోం మంత్రిత్వశాఖ కేటాయించిన అనంతరం శుక్రవారం మంత్రి అనిత మాట్లాడుతూ... మాచర్లలో చంద్రయ్య హత్య లాంటి కేసులను రీ ఓపెన్ చేస్తాం, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ అంశంపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, గత ఐదేళ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అక్రమకేసులు అన్నింటిపై కూడా సమీక్ష తప్పని సరిగా ఉంటుందని స్పష్టం చేశారు. చివరకు చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని కూడా శాసనసభ వేదికగా కించపరిచారని మండిపడ్డారు. చంద్ర బాబు ఈ సంఘటనతో కన్నీటి పర్యంతమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కన్నీటితో రాష్ట్రంలో రాజకీయంగా ఉప్పెన వచ్చిందన్నారు. అందుకే ప్రజలు ఇలాంటి ఫలితాన్ని ఇచ్చారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలన రావాలని, శాంతిభద్రతలు బాగుండాలనే కోరుకునే ఆయనకు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. విశాఖలో డాక్టర్ సుధాకర్‌ను, ఏ విధంగా చంపేశారో చూశామన్నారు. విశాఖలో వారి కుటుంబ సభ్యులను కూడా వెళ్లి కలుస్తానని చెప్పారు. టీడీపీ కార్యకర్తలు,నేతలు, మహిళలు, సామాన్య ప్రజలు ఎవరూ కూడా ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. తనకు కీలకమైన హోంశాఖ అప్పగించిన చంద్ర బాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, ఎన్డీఏ నేతలకు కృతజ్ఞతలు చెబుతున్నానని వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## మంత్రివర్గ కూర్పు బాగుంది: యనమల



అమరావతి: సమాజంలో మార్పు కోసం ప్రజలు తీర్పు ఇచ్చారని మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ఆ తీర్పుకు అనుగుణంగానే కేబినెట్ ఉండాల్సిన అవసరం ఉందన్నా రు. యువతకు ప్రాధాన్యం ఉండాలి, వారికి స్థానంకల్పిస్తేనే ఆపార్టీ, ప్రభుత్వం నాలుగు కాలాల పాటు ఉంటుందన్నారు. చంద్రబాబు కేబినెట్‌లో అవకాశాలు దక్కిన వారికి స్వాగతం పలకాలి. అదే సమయంలో చిత్తశుద్ధితో పని చేయాల్సిన బాధ్యత వారిపై కూడా ఉంటుందన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, కేబినెట్ మంత్రులను యనమల రామకృష్ణుడు కలిశారు. ఈ భేటీ అనంతరం యనమల మీడియాతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనకు 29 ఏళ్లకే మంత్రిగా అవ కాశం ఇచ్చారన్నారు. చిత్తశుద్ధితో పని చేశాం కాబట్టే ఈ స్థాయికి రాగలిగాం. ప్రస్తుత కేబినెట్ కూర్పు వంద శాతం బాగుంది. దాన్ని స్వాగతిస్తున్నాం. టీడీపీ లో ఉన్న సీనియర్లు పార్టీకి ఉపయోగ పడాలి, జూనియర్లకు అవకాశాలు కల్పిం చాలి. అప్పుడే యువత ఎదుగుతారు. పాత నీరు, కొత్త నీరు కలయిక ఎప్పుడూ ఉంటుంది. అప్పుడే రాష్ట్రానికి ఉప యోగం ఉంటుంది.కేబినెట్‌లో 50శాతం కంటే ఎక్కువ అవకాశాలు బడుగు, బల హీన వర్గాలకు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నా. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభు త్వం పని చేయాల్సి ఉంటుంది. ప్రజలు మార్పు కోరుకున్నారు.. రాష్ట్రంలో అభి వృద్ధి, సంక్షేమం కోసం పని చేస్తామని హామీలు ఇచ్చాం. కొన్ని అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా తెలియజేశాం. కేబినెట్‌తో పాటు మిగతా నేతలంతా చిత్త శుద్ధితో పని చేస్తామని యనమల రామకృష్ణుడు ఉద్ఘాటించారు.

### సంక్షోభం నుంచి చంద్రబాబు బయటపడేస్తారు

ప్రజలకు జగన్ అన్యాయం చేయబట్టే వారు మార్పు కోరుకున్నారు. జగన్ ఐదేళ్లలో రాష్ట్రంలో సంక్షోభం సృష్టించారు. ఆర్థికంగా, అప్పుల పరంగా అభివృద్ధి పరంగా గత ఐదేళ్లలో విధ్వంసం సృష్టించారు. కొంత సమయం పట్టినా చంద్రబాబు సమర్థుడు కాబట్టి ఈ సంక్షోభం నుంచి బయటకు రావడం పెద్ద విషయం కాదు. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలి.

ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా మంచి పాలన అనేది ప్రధాన అంశం అవుతోంది. మంచి ప్రభుత్వం రావాలని ఎన్నుకున్నప్పుడు ప్రజలకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. అనుభవం ఉన్న నాయకుడిగా చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారు. మంత్రివర్గంలో ఉన్నా లేకపోయినా తామంతా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతామని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

# ప్రత్యేక హోదా కోసం ఈసారైనా
# వైసీపీ కేంద్రం మెడలు వంచుతుందా?



- గత లోక్‌సభలో ప్రత్యేక హోదా పేరుతో వైసీపీకి 22 సీట్లు
- మోదీ మెజార్టీతో మెడలు వంచలేకపోయామన్న జగన్‌రెడ్డి
- ఈ లోక్‌సభలోనూ ఎన్డీయేకు స్పష్టమైన మెజార్టీ
- రాజ్యసభలో తమ మద్దతే కీలకం అన్న వైసీపీ

అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీగా ఓటమి పాలైన వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా గురించి మాట్లాడడం మొదలు పెట్టింది. తమ పార్టీ నాయకులతో గురువారం నాడు సమావేశమైన వైఎస్‌ఆర్‌సీపీ అధినేత జగన్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. కేంద్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలకమైన తెలుగుదేశం పార్టీ రాష్ట్రానికి ఎంతో ప్రాధాన్యమైన ప్రత్యేక హోదాపై ప్రధాని నరేంద్ర మోదీ నుంచి స్పష్టమైన హామీని పొంది ఉండవలసింది అన్న రీతిలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడ్డ రెండో రోజునే జగన్‌రెడ్డి ఈ ప్రత్యేక హోదా రాగాన్ని ఆలపించడం ఆయన భావి రాజకీయ వ్యూహాలకు సంకేతాలనిచ్చింది.

2019 ఎన్నికల ప్రచారంలో తమ పార్టీకి లోక్ సభలో భారీ సంఖ్యలో సీట్లు గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని బహిరంగంగా జగన్‌రెడ్డి పలుమార్లు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 25 లోక్‌సభ సీట్లలో జగన్‌రెడ్డి పార్టీ వైసీపీ 22 సీట్లు గెలుచుకుంది. అయినా... గత ఐదేళ్లుగా ఈ అంశంపై మోదీ ప్రభుత్వంపై వైసీపీ ఎటువంటి ఒత్తిడి చేయలేదు. పైగా...మన దురదృష్టం కొద్దీ మోదీ స్పష్టమైన మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు కనుక ప్రత్యేక హోదా డిమాండ్ గురించి తమ పార్టీ ఏమీ చేయలేని స్థితిలో ఉందని బేలగా మాట్లాడారు జగన్‌రెడ్డి. మోదీ ప్రభుత్వం మెడలు వంచలేని పరిస్థితుల్లో ఉన్నాం కనుక ప్రత్యేక హోదాను గురించి కలిసినప్పుడల్లా అడుగుతూనే ఉంటాం... అంతకుమించి ఏమి చేయలేమన్న రీతిగా ఆయన మాట్లాడారు.

లోక్‌సభలోని 22 వైసీపీ సభ్యులతోపాటు గత ఐదేళ్లలో ఆ పార్టీ రాజ్యసభలో కూడా తన బలాన్ని క్రమేణా పెంచుకుంది. పార్లమెంట్ ఉభయసభల్లో మోదీ ప్రభుత్వం గత ఐదేళ్లలో ప్రవేశపెట్టిన పలు కీలక బిల్లులకు ఎటువంటి షరతులు లేకుండా వైసీపీ మద్దతునిచ్చింది. పలు అత్యంత కీలకమైన బిల్లులకు మద్దతిచ్చిన సందర్భాల్లో కూడా వైసీపీ అధినేత జగన్‌రెడ్డి ప్రత్యేక హోదాను ఇస్తేనే మద్దతిస్తామన్న షరతు పెట్టలేదు. ఇటువంటి బాధ్యతారాహిత్య నేపథ్యంలో ఇప్పుడు తెదేపాపై జగన్‌రెడ్డి రాజకీయ ఆరోపణలకు దిగజారడం విడ్డూరంగా ఉందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ప్రత్యేక హోదాపై అంత చిత్తశుద్ధి ఉంటే వైసీపీ వ్యూహం ఏంటి?

### రాజ్యసభ బలంతో ప్రత్యేక హోదా సాధిస్తారా?

లోక్‌సభ,శాసనసభ ఎన్నికల్లో వైసీపీ భారీ ఓటమిని ఎదుర్కొన్నా దీన్ని తగ్గించి చూపే ప్రయత్నం చేస్తున్నారు జగన్‌రెడ్డి బృందం. ఇందులో భాగంగా..బుధవారం నాడు రాజధాని ఢిల్లీలో పత్రికా సమావేశం నిర్వహించి వైసీపీ అగ్రనాయకులు విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డి తదితరులు కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి తాము ఎంత కీలకమో వివరించారు. పార్లమెంట్‌లో తెదేపాకు లోక్‌సభలో 16 మంది సభ్యులు ఉన్నారని, ఉభయ సభల్లో కలిపి వైసీపీకి 15 మంది సభ్యులతో తామేమీ తీసిపోలేదని నొక్కి వక్కాణించారు. ముఖ్యంగా రాజ్యసభలో మోదీ ప్రభుత్వానికి తామెంత కీలకమో సుదీర్ఘంగా వివరించారు. రాజ్యసభలో రాష్ట్రం కోటా 11 మంది సభ్యులు కాగా ప్రస్తుతం వారంతా వైసీపీ వారే. ఈ పదకొండు మంది వైసీపీ సభ్యుల మద్దతు లేకుండా మోదీ ప్రభుత్వం రాజ్యసభలో బిల్లులకు ఆమోదం పొందలేదని వివరిస్తూ... మోదీ ప్రభుత్వం వైసీపీపై ఏ స్థాయిలో ఆధారపడి ఉందో చెప్పుకునే ప్రయత్నం చేశారు.

లోక్‌సభలో స్పష్టమైన మెజార్టీకి 272 మంది సభ్యులు అవసరం కాగా ఎన్డీయే కూటమికి 293 మంది సభ్యులున్నారు. అంటే...అవసరాన్ని మించి 21 మంది సభ్యులున్నారు. లోక్‌సభలో తెదేపా సభ్యులు 16 మంది మాత్రమే. దీనికి భిన్నంగా రాజ్యసభలో మోదీ ప్రభుత్వానికి స్పష్టమైన మెజార్టీ లేదు. సాధారణ బిల్లులకు రాజ్యసభ ఆమోదం పొందడం కష్టం కాకపోయినా కీలక బిల్లుల ఆమోదానికి 11 మంది వైసీపీ సభ్యుల మద్దతు అత్యవసరం. అటువంటి సందర్భాల్లో... రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తేనే తమ మద్దతిస్తామని జగన్‌రెడ్డి చెప్పగలరా? దీనిపై స్పష్టత ఇవ్వకుండా ప్రత్యేక హోదా విషయంపై మరోసారి జగన్‌రెడ్డి రాజకీయాలకు తెరదీస్తూ తెదేపాను తప్పుబట్టే ప్రయత్నం చేయడం అనుచితమని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.

రాజ్యసభలో మోదీ ప్రభుత్వానికి వైసీపీ మద్దతు చాలా కీలకమని బహిరంగంగా ప్రకటించుకున్న వైసీపీ ప్రత్యేక హోదా సాధన కోసం తమ బలాన్ని ఉపయోగిస్తామని స్పష్టంగా ప్రకటించకుండా రాజకీయ ద్వంద్వ ప్రమాణాలకు దిగజారుతోంది. గత ఐదేళ్లుగా కేంద్రం మెడలు వంచే పలు అవకాశాలను ఉద్దేశ్య పూర్వకంగా వదులుకున్న వైసీపీ... ఇటీవలి ఎన్నికల భారీ ఓటమి నేపథ్యంలో మోదీ ప్రభుత్వాన్ని అడ్డుకునే సాహసం చేయలేదని పరిశీలకులు స్పష్టంగా చెబుతున్నారు. తాము చేయాల్సింది చేయకుండా ఇతరులపై ఆరోపణలు చేయడం జగన్‌రెడ్డి నైజమని, ప్రత్యేక హోదా విషయంలో ఇది మరోసారి వెల్లడైందని పరిశీలకుల అభిప్రాయం.

# ప్రతిపక్షంలోనూ పదవులన్నీ రెడ్లకే..!

## ఇంకెక్కడి సామాజిక న్యాయం జగన్‌రెడ్డి?

అమరావతి, చైతన్యరథం: చెప్పేవి శ్రీరంగనీతులు...చేసేవన్నీ చెడ్డపనులు... అనేందుకు ప్రత్యక్ష ఉదాహరణ వైసీపీ అధినేత జగన్‌రెడ్డి. పొద్దున లేస్తే తానేదో సామాజిక న్యాయానికి బ్రాండ్ అంబాసిడర్ అన్నట్లుగా చెప్పుకుంటూ ఉంటాడు. వాస్తవానికి మాత్రం పదవులన్నీ తన సొంత సామాజికవర్గమైన రెడ్లకే కేటాయించుకుంటాడు.గత ప్రభుత్వ హయాంలో దాదాపు 212 కీలక పోస్టుల్లో రెడ్లనే నియమించాడు. ప్రభుత్వంలో మూడు కీలక స్థానాలైన ముఖ్యమంత్రి పదవి తోపాటు చీఫ్ సెక్రటరీ, డీజీపీ పోస్టులలో రెడ్లే ఉన్నారు. అంతేనా పై స్థాయిలో ఉన్న కీలక పదవులన్నింటినీ రెడ్లతో నింపేశాడు. ప్రభుత్వ సలహాదారులు, పార్లమెంటరీ పార్టీ నేతలు, టీటీడీ ఛైర్మన్, సిఆర్‌డీఏ, తుడా, ఎపిఐఐసి ఛైర్మన్, కీలకమైన జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ వర్శిటీల వైస్ ఛాన్సలర్లు ఇలా ఒక్కటేమిటి ప్రతి కీలక పదవిలోనే రెడ్డినే పెట్టాడు. ఈ విపరీత బుద్ధిని గమనించిన ప్రజలు ఎన్నికల్లో దాచి కొట్టారు. అయినప్పటికీ జగన్‌రెడ్డికి బుద్ధి రాలేదు. మళ్లీ పాత బాటలోనే పయనిస్తున్నాడు. తాను సామాజిక న్యాయాన్ని పాటిస్తున్నానని డప్పు కొట్టుకుంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సైతం కీలక పదవులన్నీ తన రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించాడు. వైసీపీకి రాష్ట్రంలో నాలుగు లోక్‌సభ ఎంపీలు, 11 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. మొత్తంగా పార్లమెంటులో పదిహేను మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో ఇతర కులాలకు చెందిన సమర్థులైన నాయకులు ఉన్నప్పటికీ పార్లమెంటరీ పార్టీకి చెందిన మూడు పదవులను రెడ్లకే కట్టబెట్టాడు. పార్లమెంటరీ పార్టీ నేతగా వైవీ సుబ్బారెడ్డి, రాజ్యసభలో పార్టీ నేతగా విజయసాయి రెడ్డి, లోక్‌సభలో పార్టీ నేతగా మిథున్‌రెడ్డిని గురువారం నియమించాడు. లోక్‌సభలో గెలిచిన వారిలో ఇద్దరు రెడ్ల తోపాటు ఎస్సీ నేత గురుమూర్తి, ఎస్టీ తనూజా రాణీ ఉన్నారు. సామాజిక న్యాయం గురించి గొప్పగా చెప్పుకునే జగన్‌రెడ్డి లోక్‌సభ పార్టీ పక్ష నేతగాగానీ, పార్లమెంటరీ పార్టీ నేతగా గానీ బీసీ, ఎస్సీ,ఎస్టీ ఎంపీలను పెట్టకుండా తన సొంత సామాజిక వర్గానికే ఇచ్చుకున్నాడు. రాజ్యసభలో ఉన్న 11 మంది ఎమ్మెల్యేలలో మోపిదేవి వెంకటరమణ, పిల్లి సుభాష్‌చంద్రబోస్, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య లాంటి అనుభవం కల్గిన బీసీ నేతలు ఉన్నారు. వీరిలో ఒక్కరికి కూడా మూడు పదవుల్లో ఒక్క పదవి కూడా ఇవ్వలేదు. ఇలా జగన్‌రెడ్డి సామాజిక న్యాయం అనే ప్రచారపు ముసుగులో తన సొంత సామాజిక వర్గాన్ని పెంచిపోషించుకుంటున్నాడు.

## రెండున్నరేళ్లలో అమరావతి నిర్మాణం: మంత్రి నారాయణ



అమరావతి: వచ్చే రెండున్నరేళ్లల్లో అమరావతి నిర్మాణాన్ని పూర్తిచేస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పీ నారాయణ స్పష్టం చేశారు. మంత్రులకు శాఖలు కేటాయించిన అనంతరం శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాజధాని నిర్మాణం కోసం 58 రోజుల్లో రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. గడిచిన ఐదేళ్లలో రాజధాని పేరుతో వైసీపీ మూడు ముక్కలాట ఆడిందని విమర్శించారు. అమరావతి రైతులకు కచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకొని అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా నిర్మాణ పనులు చేపడతామన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ మున్సిపల్ శాఖను నిర్వీర్యం చేశారన్నారు. వైసీపీ పాలనలో స్థానిక సంస్థలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. చెత్త మీద పన్ను వేసిన చెత్త వైసీపీ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. చెత్తపన్నుపై సమీక్ష జరిపి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## టీటీడీ ఈవోగా శ్యామలరావు



అమరావతి: టీటీడీ ప్రక్షాళనలో తొలి అడుగు పడింది. టీటీడీ ఈవోగా సీనియర్ ఐఏఎస్ అధికారి జే శ్యామలరావుని నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్యామలరావు ప్రస్తుతం ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నారు. ఇప్పటివరకు ఈవోగా ఉన్న ధర్మారెడ్డిని ప్రభుత్వం బదిలీ చేసింది. ధర్మారెడ్డి ప్రస్తుతం సెలవులో వెళ్లారు. ఈ నెల 12న చంద్రబాబు కుటుంబసభ్యులతో కలిసి తిరుపతి వెళ్లకముందే ధర్మారెడ్డికి ప్రభుత్వం సెలవు మంజూరు చేసింది. కాగా జగన్‌రెడ్డి పాలనలో తిరుమలలో ధర్మారెడ్డి చెప్పిందే వేదంగా నడిచిందనే విమర్శలు వ్యక్తమైన విషయం తెలిసిందే. వైసీపీతో అంట కాగారనే ఆరోపణలు ఆయనపై అనేకం ఉన్నాయి.

## కువైట్ అగ్నిప్రమాదంలో మృతిచెందిన ఏపీ కార్మికులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

*- ప్రకటించిన సీఎం చంద్రబాబు*

అమరావతి: కువైట్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 45మంది భారతీయులు మృతి చెందిన సంగతి తెలిసిందే. వారి మృతదేహాలు శుక్రవారం భారత్ చేరుకున్నాయి. మృతుల్లో ముగ్గురు ఏపీ వాసులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.

## కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

*ఆరుగురు మృతి, ఐదుగురికి గాయాలు*

**మృతులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం ప్రకటించిన ప్రభుత్వం**

కృత్తివెన్ను: కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద హైవేపై లారీ, కంటైనర్ ఢీకొన్నాయి. లారీ కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు, కంటైనర్ పుదుచ్చేరి నుంచి భీమవరం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఇరు వాహనాల డ్రైవర్లతో పాటు మరో నలుగురు ఉన్నారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు చనిపోగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు మృతిచెందారు.

ప్రమాద సమయంలో కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు వెళ్తున్న లారీలో డ్రైవర్‌తో పాటు 10 మంది ప్రయాణికులున్నారు. కంటైనర్‌లో డ్రైవర్‌తో పాటు ఓ ప్రయాణికుడున్నారు. కర్రల లోడ్‌తో వెళు న్న ట్రాక్టరును తప్పించబోయిన లారీ డ్రైవర్ వేగాన్ని అదుపు చేయలేక కంటైనర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. చేపలు పట్టేందుకు వెళ్తూ వీరంతా ప్రమాదానికి గురైనట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు.

### మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థికసాయం: మంత్రి కొల్లు రవీంద్ర

ఈ ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రమాదంలో మత్స్యకారులు మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని మంత్రి ప్రకటించారు.

# అధికారం కోల్పోయినా ఆగని వైసీపీ హింసాకాండ

- ఇద్దరు టీడీపీ కార్యకర్తల హత్య
- పలువురు కార్యకర్తలపై గొడ్డళ్లు, కత్తులు, కర్రలతో దాడులు
- వాహనాలు దగ్ధం
- ఓట్లు వేయలేదని రేషన్, మంచినీళ్ల సరఫరా నిలిపివేత






అమరావతి, చైతన్యరథం: అధికారంలో ఉన్నన్ని రోజులు అరాచకాలు, హత్యలు, దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన వైసీపీ మూకలు అధికారం కోల్పోయిన తర్వాత కూడా హింసాకాండను కొనసాగిస్తున్నారు. ఘోర ఓటమి నుండి పాఠాలు నేర్చుకోవడం మానేసి దాన్ని జీర్ణించుకోలేక టీడీపీకి ఓటు వేసిన వారిపై దాడులకు తెగబడుతున్నారు. ఫలితాలు వెలువడిన పది రోజుల లోపే ఇద్దరు కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారు. టీడీపీ కార్యకర్తలపై గొడ్డళ్లు, కత్తులు, కర్రలతో దాడులు చేస్తున్నారు. టీడీపీ నేతల వాహనాలను దగ్ధం చేస్తున్నారు. ఓటు వేయలేదని ప్రజలకు రేషన్ పంపిణీ, మంచినీరు పంపిణీని నిలిపివేశారు. వైసీపీ మూకలు చేస్తున్న కవ్వింపులకు టీడీపీ కార్యకర్తలు కూడా ప్రతిస్పందిస్తున్నారు. గత ఐదేళ్లుగా బాధితులుగా ఉన్న ప్రజలు, టీడీపీ కార్యకర్తలు కొంతమంది సహనం కోల్పోయి తమకు న్యాయం కావాలంటూ కొన్ని చోట్ల ప్రతీకార దాడులు చేస్తున్నారు. కానీ ఈ సంఘటనల కన్నా అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ మూకలు చేస్తున్న దాడుల వల్లే ఎక్కువ హింస చెలరేగుతోంది.

### ఇద్దరు టీడీపీ కార్యకర్తల హత్య

ఫలితాలు వచ్చిన రోజునే ఓటమిని జీర్ణించుకోలేక వైసీపీ కార్యకర్తలు మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం చిలువూరుకు చెందిన టీడీపీ కార్యకర్త షేక్ ఖాశింను కర్రలు, క్రికెట్ బ్యాట్లతో కొట్టి కొట్టి మరీ చంపారు. టీడీపీ గెలిచిన సంతోషంలో ఖాశీం పార్టీ జెండా కట్టుకొని బైక్‌పై స్నేహితుడితో కలిసి తిరుగుతుండగా అది చూసి సహించలేని వైసీపీ రౌడీ మూకలు అతన్ని కొట్టి చంపాయి. కర్నూల్ జిల్లా వెల్దుర్తి మండలం బొమ్మరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గిరినాథ్ చౌదరిని వేట కొడవళ్లతో నరికి చంపారు. ఆయన సోదరుడు కళ్యాణ్‌ను కూడా చంపపోగా ఆయన తీవ్రమైన గాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటనలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఆమె అనుచరుల పాత్ర ఉందని గిరినాథ్ చౌదరి తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### అక్కసుతో టీడీపీ కార్యకర్తలపై దాడులు

ఘోర ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ కార్యకర్తలు, మూకలు ఎక్కడక్కడ దాడులకు తెగబడుతున్నారు. గత పది రోజుల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పదుల సంఖ్యలో ఈ ఘటన జరిగాయి. ప్రకాశం జిల్లా దొనకొండ మండలం కట్టంకిదిపల్లి గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై గొడ్డలితో దాడి చేశారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో టీడీపీ కార్యకర్తను బుల్లెట్‌తో గుద్ది చంపాలని ప్రయత్నించారు. ఆదోనిలో వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్తల ఇంటికెళ్లి కర్రలు, రాళ్లతో దాడి చేశారు. కుప్పం నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్త, అతని కోడలిపై దాడి చేశారు. ప్రకాశం జిల్లాలో తమకు ఓటు వేయలేదంటూ ఓ వృద్ధురాలి జుట్టు పట్టి కింద పడేసి గుండెలపై తన్నారు. నెల్లూరులో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ కార్పొరేటర్ భర్త కత్తితో దాడి చేశాడు. ముసునూర్‌లో టీడీపీకి ఓటు వేసిందంటూ ఓ మహిళపై సర్పంచ్ భర్త, ఎంపీటీసీ కలిసి దాడి చేశారు. ప్రొద్దుటూర్‌లో టీడీపీ కార్యకర్తలపై మచ్చు కత్తితో దాడి చేసి గాయపరిచాడు. తిరుపతి జిల్లా పెల్లకూరులో టీడీపీకి ఓటేశారని తండ్రి కొడుకును చంపే ప్రయత్నం చేశారు. అనంతపురం జిల్లా బెస్తవారిపల్లిలో టీడీపీకి ఓటేశారని రేషన్ సరుకులు ఇవ్వకుండా వైసీపీకి చెందిన డీలర్ ఆపేశాడు. దీంతో ప్రజలు రోడ్డుపైకి వచ్చి ఆందోళనకు దిగారు. టీడీపీకి మెజార్టీ వచ్చిందని ఉరవకొండ నియోజకవర్గంలోని లత్తవరం తండాలో వాటర్ ప్లాంట్ మూసేసి స్థానిక ప్రజలను ఇబ్బంది పెట్టారు. కడప జిల్లాలో టీడీపీ ఏజెంట్ వాహనానికి నిప్పు పెట్టి దగ్ధం చేశారు.

### వైసీపీ దొంగ అరుపులు

ఒకవైపు తన కార్యకర్తలు, తన పార్టీకి చెందిన రౌడీ మూకలు బరితెగించి దాడులు చేస్తుంటూ దాని గురించి కనీసం పట్టించుకోని, వాళ్లను నియంత్రించని జగన్‌రెడ్డి టీడీపీ వాళ్లు దాడులు చేస్తున్నారంటూ పెడబొబ్బలు పెడుతున్నాడు. దాడులకు పాల్పడుతున్నది వైసీపీ మూకలు, కార్యకర్తలు. హింసను ప్రేరేపిస్తోంది వైసీపీ కార్యకర్తలు. టీడీపీ కేడర్‌ను కవ్వించి తగాదాలు పెట్టుకుంటుంది వారు. హత్యలు చేస్తుంది వారు. కానీ ఉల్టా టీడీపీ కార్యకర్తలే దాడులు చేస్తున్నారంటూ గోబెల్ ప్రచారం చేస్తున్నారు వైసీపీ నేతలు.

# ఇక ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

- రూ.1000 పెంపుపై ఉత్తర్వులు జారీ
- జులైలో ఒక్కొక్కరికి రూ. 7 వేలు

ఏపీలో పింఛన్ లబ్ధిదారులు జూలై నెలలో రూ.7 వేల చొప్పున అందుకోనున్నారు. ఈ మేరకు జీవో విడుదలయింది. తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీల్లో ఒకటైన పింఛన్ల పెంపునకు సంబంధించిన ఫైలుపై గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంతకం చేశారు. ప్రస్తుతం రూ. 3 వేల పెన్షన్ అందిస్తుండగా ఇకపై రూ.1000 పెంచి రూ. 4 వేలు అందించనున్నారు. ఫైల్‌పై చంద్రబాబు సంతకం చేయడంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరభ్‌కుమార్ ప్రసాద్ తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ పథకానికి పెట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పేరుతో ఈ పథకం ఇప్పుడు కొనసాగనుంది.

### ఒక్కొక్కరికి రూ. 7 వేలు

తాము అధికారంలోకి వస్తే పెంచిన పింఛన్‌ను ఏప్రిల్ నుంచి వర్తింపజేస్తామని టీడీపీ హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో జులై 1న ఒక్కొక్కరికి రూ. 7 వేల చొప్పున పెన్షన్ అందిస్తారు. ఏప్రిల్, మే, జూన్‌లో చెల్లించాల్సిన వెయ్యి రూపాయలతోపాటు జులై నెల పింఛన్ రూ. 4 వేలు కలిపి మొత్తం రూ. 7 వేలు అందిస్తారు. ఆగస్టు నుంచి మాత్రం రూ. 4 వేల చొప్పున పంపిణీ చేస్తారు.

రూ. 4 వేల పెన్షన్ అందుకునే లబ్ధిదారుల్లో వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులు ఉన్నారు.

దివ్యాంగులకు ప్రస్తుతం రూ. 3 వేలు ఇస్తుండగా, ఇకపై రూ. 6 వేలు ఇవ్వనున్నారు. పూర్తిస్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, అనారోగ్యంతో మంచానపడి లేవలేని స్థితిలో ఉన్నవారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి ఇప్పటి వరకు అందిస్తున్న రూ. 5 వేల పెన్షన్ స్థానంలో ఇకపై రూ. 15 వేలు అందిస్తారు. అలాగే, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేయించుకున్న వారికి, డయాలసిస్ స్టేజీకు ముందున్న కిడ్నీ రోగులకు ఇస్తున్న రూ. 5 వేల పింఛనుకు బదులు రూ. 10 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. కుష్ఠువ్యాధి కారణంగా వైకల్యం పొందిన వారికి రూ. 6 వేలు ఇస్తారు.

## బాధ్యతలు చేపట్టిన మంత్రి కొలుసు



అమరావతి: గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రిగా కొలుసు పార్థ సారధి సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో శుక్రవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. తనకు మంత్రిగా అవకాశం కల్పించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్, నరేంద్రమోదీకి ఆయన ధన్యవాదలు తెలిపారు. గృహనిర్మాణ, సమాచారశాఖ అప్పగించడం సంతోషంగా ఉన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణానికి, పూర్తయిన వాటికి చాలా అంతరం ఉందని తెలిపారు. కేంద్ర పథకాలు, అమృత్ పథకాలు, ఎన్ఆర్ఈజీఎస్ కింద గృహ నిర్మాణశాఖకు నిధులు తెచ్చుకోగలమని పేర్కొన్నారు. వివిధ రకాల సమస్యలతో ఈ శాఖ కుంటుపడిందని, ఇకపై అన్ని అంశాలను సమీక్ష చేసి లబ్ధిదారులకు న్యాయం చేస్తామని మంత్రి తెలిపారు.



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడిని శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.

# పల్లా చేతికి పగ్గాలు?

**రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడిగా నియమితులయ్యే అవకాశం**



అమరావతి: ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా ఉత్తరాంధ్రకు చెందిన బీసీ (యాదవ) నాయకుడు పల్లా శ్రీనివాస రావు నియమితులు కానున్నట్లు తెలిసింది. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న కింజరాపు అచ్చెన్నాయుడు మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఆయన స్థానంలో పల్లాకు పార్టీ పగ్గాలు అప్పగించే విషయాన్ని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఇటీవలి ఎన్నికల్లో గాజువాక నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పల్లా శ్రీనివాసరావు వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్ నాథ్ పై 95వేల 235 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావు నిలిచారు. 2014 ఎన్నికల్లో సైతం గాజువాక నుంచి టీడీపీ అభ్యర్థిగా పల్లా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అధిష్టానానికి విధేయుడిగా పేరున్న పల్లాకు ఈసారి కేబినెట్ లో చోటు దక్కుతుందన్న ప్రచారం జరిగింది. అయితే వివిధ సమీకరణాల నేపథ్యంలో మంత్రివర్గంలోకి తీసుకోలేకపోయినా కీలకమైన పార్టీ పగ్గాలను అప్పగిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పల్లాను నియమిస్తే అచ్చెన్నాయుడు స్థానంలో రాష్ట్ర పార్టీ పగ్గాలు మరో బీసీ నేతకు అప్పగించినట్లవుతుంది. తెలుగుదేశం పార్టీకి బలం, బలగం బీసీలే. గతంలో ఏపీ టీడీపీ అధ్యక్షులుగా వ్యవహరించిన కళా వెంకట్రావు, అచ్చెన్నాయుడు, ప్రస్తుతం అధ్యక్షుడుగా నియమితులయ్యే అవకాశం ఉన్న పల్లా శ్రీనివాసరావులది బీసీ సామాజిక వర్గమే. అంతే కాకుండా వీరి ముగ్గురిది ఉత్తరాంధ్ర ప్రాంతమే కావడం గమనార్హం.

# సంక్షేమం, అభివృద్ధి దిశగా సీఎం అడుగులు

### ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తొలి అడుగు వేశారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సీఎంగా చంద్రబాబు నాయుడు గురువారం తొలి 5 సంతకాలు మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఫైల్స్‌పై సంతకాలు చేయడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ప్రజాసంక్షేమం కోసం రంగంలోకి దిగడం చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమైందన్నారు. ముందుగా కోవూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించిన కోవూరు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కోవూరు ప్రజలకు తాను, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సీఎంగా బాధ్యతలు తీసుకున్న మరుసటి రోజే అతి ముఖ్యమైన హామీల అమలుకు తొలి 5



సంతకాలు చేయడం.. ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టారని, 16,347 టీచర్ ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. చదువుకున్న యువత ఈ ఎన్నికల్లో టీడీపీ వైపు నిలబడ్డారని, వారి నమ్మకాన్ని తొలి సంతకంతో సీఎం చంద్రబాబు నాయుడు నిలబెట్టారన్నారు. వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తూ రెండో సంతకాన్ని చేశారన్నారు. ఇప్పుడు ఇస్తున్న 3 వేల పింఛనును 4 వేలకు పెంచుతూ... చంద్రబాబు తన 3వ సంతకాన్ని చేశారని వివరించారు. వచ్చే నెల నుంచి దివ్యాంగులకు 6 వేలు, వృద్ధులు, వితంతువులకు 4 వేల పింఛను అందుతుందన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా మూసివేసిన అన్నా క్యాంటీన్లను తిరిగి ఓపెన్ చేసేలా తన 4 వ సంతకాన్ని చంద్రబాబు చేశారని, ఇక నుంచి పేద ప్రజలు 5 రూపాలయకే కడుపు నిండా తిండి తినొచ్చని పేర్కొన్నారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ..వారిలో ఉన్న నైపుణ్యాలను తెలుసుకునేందుకు నైపుణ్య గణన(స్కిల్ సెన్సస్) చేయనున్నారని, అందుకు 5వ సంతకాన్ని స్కిల్ సెన్సస్ ఫైల్‌పై పెట్టి బాటలు వేశారన్నారు. ఈ సర్వే ద్వారా యువతకు ఎలాంటి ఉద్యోగాలు కావాలి అనేది తెలుసుకుని అందుకు అనుగుణంగా ఉపాధి కల్పన చేస్తారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం నారా చంద్రబాబు యువతకు, పింఛనుదారులకు, నిరుపేదలకు పెద్దపీట వేశారని, రాబోయే రోజుల్లో తప్పకుండా అన్ని హామీలు అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ముఖ్య నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

### - హర్షం వ్యక్తం చేసిన కూటమి శ్రేణులు.. విజయవాడలో యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం



విజయవాడ (చైతన్యరథం) : గత ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోయారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎంఎస్ బేగ్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజునే ఐదు కీలక సంతకాలు చేయడం హర్షణీయమని అన్నారు. శుక్రవారం విజయవాడలోని 42వ డివిజన్ వర్క్ షాప్ రోడ్‌లోని అన్న క్యాంటీన్ వద్ద టీడీపీ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు కూటమి నేతలు పాలాభిషేకం నిర్వహించి ధన్యవాదాలు తెలియజేశారు. మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తులకు భద్రత కల్పించినట్లైయిందని, సామాజిక పెన్షన్లు రూ. 3వేల నుంచి రూ.4 వేలకు పెంచడంతో వృద్ధులు, వికలాంగులకు ఆర్థిక భరోసా కలుగుతోందని, అన్నక్యాంటీన్ల పునరుద్ధరణతో పేదలకు పట్టెడు అన్నం తినే భాగ్యం కలుగుతోందని, స్కిల్ గణనతో యువతకు మంచి శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. టీడీపీ మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సైతం రాబోయే రోజుల్లో అమల్లోకి వస్తే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. పేదలకు పట్టెడు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు పునరుద్ధరించడం సంతోషంగా ఉందని, విజయవాడలోని క్యాంటీన్లను రాబోయే రోజుల్లో తిరిగి ప్రారంభిస్తామని మాజీ కార్పొరేటర్ రామయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా: గళ్లా మాధవి

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ చరిత్రలోనే ఎప్పుడులేని విధంగా 51,000 పై మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రకటించారు. 44వ డివిజన్ సాకేతపురంలో ఎన్డీయే కూటమి నేతల ఆధ్వర్యంలో గళ్ళా మాధవి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నేతలతో కలిసి కేక్‌కట్ చేశారు. గళ్లా మాధవిని దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని డ్రైనేజీ వ్యవస్థలు కూడా సక్రమంగా లేనీ పరిస్థితి ఉందని దీనిని త్వరితగతిన పరిష్కరించాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తమ సమస్యలు తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి... కూటమి నేతలు ప్రజలు తనకు అండగా నిలబడ్డారని వారి కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని




నియోజకవర్గ ప్రజల సమస్యలను తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కార దిశగా కృషి చేస్తానని నియోజకవర్గ ప్రజల కోసం తన కార్యాలయ తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని మాధవి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నసాని బాజి, రాజా,పవన్ వెంకీ,యర్రకుల శ్రీను, గ్యాలం హనుమంత్రావు, సవరం రోహిత్, ఎలుకా వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# చిత్తశుద్ధిలో చంద్రబాబుకు సాటి లేరు

### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో చంద్రబాబుకు పాలాభిషేకం

జగ్గయ్యపేట (చైతన్యరథం): చెప్పింది చేసే చిత్తశుద్ధి పేదల కష్టాలను పట్టించుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎవరు సాటిలేరు... రారని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఐదు కీలక హామీల అమలపై నిర్ణయం తీసుకున్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేయడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై సంతకం చేయటం చారిత్రాత్మకం. ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టడానికి అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ చేపట్టడం సంతోషంగా ఉందని, వృద్ధులు వికలాంగులకు వితంతువులకు పెన్షన్‌లు రూ.4 వేలకు పెంచుతూ సంతకం



చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీరాం తాతయ్య స్వగృహం నందు స్థానిక తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలతో కలిసి నారా చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యేశ్రీరాం రాజగోపాల్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అయిదు సంతకాలతో ప్రజల లోగిళ్లలో కొత్త సంతోషాలు

### - టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతూనే చంద్రబాబు చేసిన అయిదు సంతకాలతో రాష్ట్రంలోని ప్రతి లోగిలో కొత్త సంతోషాలు విరబూశాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందు, ఆ తర్వాత కూడా వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలకూ ఈ సంతకాలతో చెంపపెట్టులాంటి సమాధానం చెప్పినట్లైందన్నారు. ఆర్థికంగా, పరిపాలనపరంగా ఎన్నో సవాళ్లున్నా ఇచ్చిన మాట ప్రకారం మొదటిరోజు అలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని జీవీ కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆయన... అయిదేళ్ల క్రితం జగన్ అనే ఒక సైకోకు అధికారం ఇస్తే ప్రజా వేదిక కూల్చివేతతో తన పాలన ప్రారంభించి, రాష్ట్రాన్ని విధ్వంసం చేశాడని, ఇప్పుడు చంద్రబాబు సంక్షేమ సంతకంతో నవశకానికి నాంది పలికారన్నారు. ఒక అరాచకవాదికి, దార్శనికుడిగా మధ్య తేడా అదేనని అన్నారు. ఇకపై రాష్ట్రవ్యాప్తంగా తెరుచుకోనున్న అన్నక్యాంటీన్ల ద్వారా పూటకు 5 రూపాయలతోనే నిరుపేదల ఆకలితీరుతుందన్నారు. ఈ సంక్షేమం, ఉపాధికి ఊతమిచ్చిన సంతకాల అనంతరం ప్రభుత్వం దృష్టిపెట్టాల్సింది గడిచిన అయిదేళ్ల అవినీతి, అక్రమాలపైనేని, తెలుగుదేశం పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు విడుదల చేసిన ఛార్జ్‌షీట్ ప్రకారమే జగన్ అండ్ కో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో 8 లక్షల కోట్ల ప్రజాధనం లూటీ అయ్యిందని, అందులో ప్రతి పైసా ఇప్పుడు కక్కించాల్సిన అవసరం ఉందన్నారు.

# భీమవరంలో చంద్రబాబుకి పాలాభిషేకం

### తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో శ్రేణుల సంబరాలు



భీమవరం చైతన్యరథం: భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు ఆధ్వర్యంలో స్థానిక నరసయ్య అగ్రహారంలో టిడిపి నాయకులు స్థానిక ప్రజానీకం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరోసభ్యురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ... చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన ముఖ్యమైన హామీలలో మొదటి సంతకం మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు భర్తీకి, ల్యాండ్ టైటిల్ చట్టం రద్దుపై రెండవ సంతకం, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పెంపుపై మూడో సంతకం, అన్నా క్యాంటీన్లలో శ్రీకారం చుడుతూ నాలుగో సంతకం, స్కిల్ సెన్సస్‌పై ఐదు సంతకాలుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం రాష్ట్ర ప్రజలు చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ... ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ సంక్షేమాన్ని విస్మరించి విధ్వంసపాలన చేయడంతో ప్రజలు విరక్తితో తిరిగి చంద్రబాబు పాలనను తీసుకొచ్చారని ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలను వరుసగా నెరవేర్చడానికి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిసి స్థానిక ప్రజలు ఆనందోత్సాహాలు తెలుపుతూ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

చైతన్యరథం

## కనక దుర్గమ్మను దర్శించుకొని మొక్కు తీరుకున్న మంత్రి సవితమ్మ



హిందూపురం చైతన్యరథం :పెనుకొండ శాసన సభ్యులుగా గెలిచి నారాచంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు చేసిన క్యాబినెట్‌లో సవితమ్మ మంత్రి పదవి పొందారు. విజయవాడలోని కనకదుర్గమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. బిసి సంక్షేమ శాఖ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖలు మంత్రిగా కేటాయించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. సవితమ్మ 2024ఎన్నికలలో చాలా కష్టపడ్డారు ఆమె కష్టాన్ని గుర్తించి నారాచంద్రబాబు నాయుడు ఆమె మొదటి సారి యమ్మెల్యే గా గెలుపొందిన ఆమెను గుర్తించి సముచిత స్థానం కల్పించారు . బిసి లలో కురుబ సామజిక వర్గానికి చెందిన సవితమ్మ టీడీపీ అధిష్టానం తీసుకొన్న మంచి నిర్ణయానికి సర్వదా కృతజ్ఞతలు తెలుపుచున్నారు. బెజవాడ దుర్గమ్మను దర్శించుకొని విశేష పూజలు జరిపించారు . అదేవిదంగా తమ బంధువులు సైతం దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

## జగన్ జనంలోకి వస్తే పడేవి రాళ్లు, చెప్పులే

- ఐదేళ్ల తర్వాత ఏ జైల్లో ఉంటాడో తెలియదు
- మంత్రి పదవి రానందుకు చింతించడంలేదు
- ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యలు

రాజమహేంద్రవరం: మళ్లీ ప్రజల్లోకి రావాలని వైసీపీ అధినేత జగన్ తీసుకున్న నిర్ణయంపై టీడీపీ సీనియర్ నేత, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి వ్యంగ్యంగా స్పందించారు. జగన్ చేసిన నిర్వాకానికి మళ్లీ జనంలోకి వస్తే రాళ్లు, చెప్పులు వేస్తారన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బూతులు తిట్టేవాళ్లను నెత్తిన పెట్టుకుని తిరిగే జగన్ మోహన్ రెడ్డి ఇవాళ నీతులు చెబుతున్నాడని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్ ను వదిలి ఏనాడైనా ప్రజల్లోకి వచ్చావా అని ప్రశ్నించారు. ఐదేళ్ల తర్వాత జగన్ చంచల్ గూడ జైల్లో ఉంటాడో, రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంటాడో తెలియదని ఎద్దేవా చేశారు. నాదు తండ్రిని అడ్డంపెట్టుకుని దోచుకున్నది కొంతే... ఈ ఐదేళ్లలో అంతకు 10 రెట్లు ఎక్కువ దోచుకున్నాడని గోరంట్ల ఆరోపించారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరుగుతుందని, దోషులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. హత్యా రాజకీయాలు, దోపిడీకి పాల్పడిన జగన్ శిక్షకు అర్హుడు అని స్పష్టం చేశారు.

ఇక తనకు మంత్రి పదవి రాకపోవడంపైనా గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పందించారు. ఈసారి టీడీపీ... జనసేన, బీజేపీతో పొత్తు పెట్టుకుందని... పొత్తు ధర్మం ప్రకారం సీట్ల సర్దుబాటు, మంత్రిపదవుల సర్దుబాటు తప్పదని, కొన్ని సామాజిక సమీకరణాలు కూడా చూసుకున్న మీదట తనకు మంత్రి పదవి రాలేదని వెల్లడించారు. అందుకు తానేమీ చింతించడంలేదని తెలిపారు. మంత్రి పదవి వస్తుందని నా వరకు నేను ఆశించాను... రాజకీయ కెరీర్ ఆఖరి దశలో గుర్తింపు వస్తుందని భావించాను. అయినా... మంత్రి పదవి రాకపోతే ఏమవుతుంది? ఇదివరకు పదవి ఉంటేనే పని చేశామా? నాలుగు పర్యాయాలు రాజమండ్రిలో ఏ పదవి ఉంటే పనిచేశాను? రాజమండ్రి రూరల్ లో మూడు పర్యాయాలు ఏ పదవి ఉంటే పనిచేశాను? పదవులు ముఖ్యం కాదు... పనిచేయడం ముఖ్యం. అయితే పదవి ఉంటే కొన్ని వెసులుబాట్లు ఉంటాయని గోరంట్ల అన్నారు.



ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ, పెన్షన్ రూ.4000లకు పెంపు, స్కిల్ సెన్సస్‌పై మొదటి 5 సంతకాలు చేసిన సందర్భంగా కుప్పం పట్టణంలో టీడీపీ శ్రేణులు చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

# పెన్షన్ల పెంపుతో మాట నిలుపుకున్న చంద్రబాబు

*అభినందనలు తెలుపుతూ పాలాభిషేకం చేసిన బొండా ఉమామహేశ్వరరావు*

విజయవాడ (చైతన్యరథం): వృద్ధులు, వికలాంగుల పింఛన్లు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సామాజిక పెన్షన్ల పెంపు దస్త్రంపై సంతకం చేయడం హర్షణీయమని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. నియోజకవర్గం పరిధిలోని 64వ డివిజన్ కండ్రిక సెంటర్ నందు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి ధన్యవాదాలు తెలియజేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... మొదటిసారి రూ.35లతో పెన్షన్లు ప్రారంభించిన ఎన్టీఆర్... సమైక్యరాష్ట్రంలో చంద్రబాబునాయుడు రూ.75లకు పెంచారని, విభజన తర్వాత రూ.200 ఉన్న పెన్షన్లను రూ.1000లు, తర్వాత రూ.2వేలకు పెంచారని గుర్తు చేశారు. అనంతరం ఏర్పడిన జగన్ ప్రభుత్వం రూ. 1000 పింఛన్ పెంపును విడతల వారీగా పెంచి వృద్ధులను మోసం చేశారని అన్నారు. అయితే చంద్రబాబు ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా సామాజిక పింఛన్లు రూ.3 వేల నుంచి రూ. 4 వేలు పెంచుతూ సంతకం చేయడం అభినందనీయమన్నారు. దీంతో పాటు మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ గణన వంటి కీలక



పత్రాలపై సంతకాలు చేయడం చారిత్రాత్మకమన్నారు. జగన్ పాలనలో వెనకబడిన రాష్ట్రం ఇక నుంచి అభివృద్ధిలో దూసుకోవడం ఖాయమని బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని త్వరలోనే వాటిని కూడా అమలు చేసేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పరస అశోక్, పరుచూరి ప్రసాద్, పలగాని భాగ్యలక్ష్మి, మామిళ్ల దిలీప్, నెయ్యి కంపెనీ రవి, వింజమూరి సతీష్, సూరవరపు నాగరాజు, తేళ్ల భవాని, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి ప్రదాత మన చంద్రన్న

*- ఎస్ కోటలో కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో పాలాభిషేకం*

ఎస్ కోట (చైతన్యరథం): సంక్షేమాభివృద్ధి ప్రదాత మన చంద్రన్న అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా చేపట్టిన ఐదు సంతకాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. శుక్రవారం నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ గణన వంటి కీలక దస్త్రలపై సంతకాలు చేయడం అభినందనీయమన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు కళ్లు కాయలుకాచేలా ఎదురు చూశారని, కానీ చంద్రబాబు హయాంలో మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేయడం పట్ల నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తులకు కొండత భరోసా లభించినట్లు అయిందన్నారు. సామాజిక పింఛన్లు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడం పట్ల వృద్ధులు, వికలాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పేదలకు పట్టెడు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యమని, అందులో భాగంగానే గతంలో ప్రవేశపెట్టిన అన్న



క్యాంటీన్లను తిరిగి పునరుద్ధరణ చేపట్టం సంతోషంగా ఉందన్నారు. యువతలోని నైపుణ్యాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా చేపట్టిన స్కిల్ గణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, గత ఐదేళ్లలో జీవం కోల్పోయిన ఏపీ నేడు ఊపిరి పీల్చుకుంటుందన్నారు. ఇకపై రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని ప్రజా పరిపాలనలో ప్రజలకు అంతా మంచే జరుగుతోందని కోళ్ల లలితకుమారి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయశ్రీని సన్మానించిన టీడీపీ యువ నాయకులు

తిరుపతి చైతన్యరథం: సూళ్లూరుపేట నియోజకవర్గం తొలి మహిళా శాసన సభ్యురాలుగా గెలుపొందిన మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కుమార్తె డాక్టర్ నెలవల విజయశ్రీ ని శుక్రవారం నాయుడుపేటలోని తన నివాసంలో టీడీపీ యువ నాయకులు గాడి.తిలక్. మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయశ్రీ దంపతులకు శాలవాలు కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పాల కిరణ్. దాసరి చిరంజీవి. నవీన్. తెంపాల సుధాకర్. టిడిపి జువ్వలపాలెం నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ల్యాండ్ టైటెలింగ్ యాక్ట్ రద్దు హర్షణీయం

*- న్యాయవాదులతో కలిసి చంద్రబాబుకు పాలాభిషేకం చేసిన పాతర్ల రమేష్*

విజయవాడ (చైతన్యరథం): ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రద్దు చేస్తూ సంతకం చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ పలుచోట్ల పాలాభిషేకాలు నిర్వహిస్తున్నారంటే ఈ చట్టం ఎంతటి దుర్మార్గమో తెలియజేస్తుందన్నారు. విజయవాడలో శుక్రవారం జిల్లా కోర్టు అవరణలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పాతర్ల మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం తెచ్చిన దుర్మార్గమైన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వాస్తవానికి వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆస్తులను బ్యాంకులలో తాకట్టు పెట్టి రుణాలు తెచ్చుకునేందుకు ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అనే నల్ల చట్టాన్ని జగన్ తీసుకొచ్చి అని ఆయన విమర్శించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు 100 రోజులు పాటు కోర్టులను బహిష్కరించారని, న్యాయవాదులను ఆయన అభినందించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం అమలు అయితే ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందని, ల్యాండ్ టైటిల్ చట్టం చాలా ప్రమాదకర అంశాలు



ఉన్నాయని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన క్షణములోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను చంద్రబాబు రద్దు చేయడం శుభపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు రాష్ట్ర ప్రజల తరపున పాతర్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు మోటుపల్లి సత్యనారాయణ, మంగళగిరి లీగల్ సెల్ ఆర్గనైజ్ సెక్రెటరీ వడ్డేశ్వరం ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చేసిన తప్పులను సరిదిద్దుతున్న చంద్రన్న

**- రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతాం : టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు**

**విజయవాడ (చైతన్యరథం):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సరిదిద్దుతున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపుకు పరుగులు పెట్టించే దిశగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు వ్యాఖ్యానించారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఐదు సంక్షేమ పథకాలపై సంతకాలు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి గద్దె రామ్మోహన్‌రావు అభినందనలు తెలియజేశారు. జగన్ ప్రభుత్వం రూ.2 వేలుగా ఉన్న పింఛన్లు రూ.3 వేలు చేసేందుకు ఐదేళ్లు కాలం తీసుకున్నారని, కానీ చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ ను రూ.3 వేల నుంచి రూ.4 వేలు ఒకేసారి పెంచడం జరిగిందన్నారు. దీంతో పాటు నిరుద్యోగులకు లబ్ధి చేకూర్చేలా 16347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటన, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్స్ స్ పథకం వంటి వాటిపై ప్రధానంగా సంతకాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని రామ్మోహన్ రావు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సంపద సృష్టించి దానిద్వారా సంక్షేమం అందించడమే చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని అందులో భాగంగానే గత గురువారం ప్రధానంగా ఐదు కీలక ఫైళ్లపై సంతకాలు చేయడం అభినందనీయమని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు రాకతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారని, రాష్ట్ర ప్రజలకు



మరోసారి స్వాతంత్రం వచ్చినట్లు అయిందన్నారు. రాబోయే కాలంలో ఏపీ దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోటీ పడుతూ ముందుకు పోవడం ఖాయమని అనురాధ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, శాయన బుజ్జి, కొలసాని నాగమణి, మాదాల చినతల్లి, అన్నాబత్తుల శ్రీదేవి, కోనేరు రాజేష్, పెనుగొండ శ్రీను, రామయణపు కోటి, భాగం సాయి ప్రసాద్, యలమంచిలి దేవేంద్ర, కర్ణ కోటేశ్వరరావు, మల్లెల లక్ష్మినారాయణ, రాయవరపు అశోక్, కర్రి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో రైతాంగానికి ఎనలేని మేలు

**- రంగన్నగూడెంలో చంద్రబాబు చిత్రపటానికి పామాయిల్ గింజలతో అభిషేకం చేసిన రైతులు, టీడీపీ నేతలు**

**- గతంలో వేసిన సర్వే రాళ్లు తొలగించి సంబరాలు చేసుకున్న రైతులు**



**పామర్రు (చైతన్యరథం):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ రెండవ సంతకం పెట్టిన సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలను తెలియజేస్తూ... కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం రాష్ట్ర టీడీపీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నేతలు, రైతులు గ్రామంలో గత ప్రభుత్వంలో వేసిన జగనన్న భూహక్కు సర్వే రాళ్లను పెకలించివేసి, నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పామ్ ఆయిల్ గింజలతో అభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జగనన్న భూ హక్కు చట్టం కింద ఇచ్చిన పాసు పుస్తకాల ప్రతులను దహ నం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగమణి అధ్యక్షతన జరిగిన రైతుల సమావేశంలో ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాములో జగన్మోహన్‌రెడ్డి పిచ్చిచేష్టలకు పరాకాష్టగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారని, కేంద్ర ప్రభుత్వం సూచించిన 17 మార్గదర్శక సూత్రాలలో ఒకటి కూడా అమలు చేయ కుండా... రైతులను భాగస్వామ్యం చేయకుండా మోసం చేయాలని చూశా రని అన్నారు. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాలలో 90 లక్షల మంది పట్టాదారులు 22.06 కోట్ల వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ఎత్తివేసి,ఈ పథకంలో టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్( టి.ఆర్.ఓ) వ్యవస్థను తీసుకుని వచ్చి వైసీపీ అనుకూల అధికారులకు అప్రమిత అధికారాలను ఇచ్చి రైతుల భూములను తాకట్టు పెట్టి, రిజిస్ట్రేషన్ సమయంలో ఒరిజినల్ డాక్యుమెంట్లను ప్రభుత్వం వద్దనే ఉంచి, వాటి నకలను రైతులకు ఇచ్చి రైతుల భూములను తాకట్టు పెట్టి కాజేయడానికి ప్రయత్నం చేశారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రైతులందరూ సమైక్యంగా ఉండి జగన్మోహన్ రెడ్డి విధ్వంసక పాలనకు తెరదించి, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకుని వచ్చారని, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి బొమ్మతో ఇచ్చిన పాసు పుస్తకాలు అన్ని రద్దుచేసి, సమగ్ర రీ సర్వే చేసి 2014-19 మధ్యలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన ఫెయిర్ అడంగల్ 1బి ని పునరుద్ధరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లోగోతో మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు.

## ఎన్డీఏ కూటమి విజయంతో వేగుళ్ళ విశేష పూజలు



**- మొక్కులు చెల్లించుకున్న కోన సత్యనారాయణ, ఎమ్మెల్యే వేగుళ్ళ**

మండపేట (చైతన్యరథం): దేశంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి విజయంతో పాటు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు భారీ మెజారిటీ తో గెలుపొందాలని మండపేట పెద్దమ్మ తల్లికి మొక్కుకున్న మొక్కు నెరవేరడంతో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మొక్కు తీర్చుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే వేగుళ్ళకు ఆలయం వద్ద కోన సత్యనారాయణ ఉషా కుమారి దంపతులతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పూర్ణ కుంభం తో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. చీర, జాకెటు, పసుపు, కుంకుమ, గాజులు సమర్పించారు. కోన 108 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కు చెల్లించుకున్నారు. అలాగే వేగుళ్లకు బెల్లంతో తులాభారం చెల్లించారు. ఈ సందర్భంగా కోన సత్యనారాయణ మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అమ్మవారి అనుగ్రహం తో కూటమి అధికారంలోకి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వేగుళ్ల నేతృత్వంలో నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, వ్యవస్థాపక చైర్మన్ వాలిన వీరబాబు, కె శ్రీనివాస్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, వాకచర్ల గుప్తా, బొద్దు రామకృష్ణ, చింతలశ్రీను, మండిపూడి చంద్రశేఖర్, లేబ్ ప్రసాద్, కొడగట్లపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

**తాను చదివిన పాటశాలలోనే... తొలి అధికార కార్యక్రమం**



తను చదివిన పాటశాలలోనే నాల్గవసారి ఎమ్మెల్యే అయిన తాను అధికారిక కార్యక్రమంలో పాల్గొనడం ఆనందం గా వుందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. జవహర్ లాల్ మున్సిపల్ హైస్కూల్ లో శుక్రవారం వేగుళ్ళ జోగేశ్వరరావు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ నాల్గవసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత తాను చదువుకున్న స్కూల్‌లోనే మొదటి అధికారిక కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చెయ్యటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ బాగా చదువుకుని మంచి ర్యాంకులు తెచ్చుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఎంతోఎత్తుకు ఎదగాలన్నారు. చదువు నేర్పిన గురువులను ప్రతీ ఒక్కరూ గౌరవించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రేరణ పోటీలకు ఎంపికైన విద్యార్థిని దుగ్గిరాల శివ నవ్యశ్రీని సత్కరించారు. అనంతరం పాఠ్య పుస్తకాలు పంపిణీచేశారు.

# అతి త్వరలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తాం

**- ఎమ్మెల్యే సురేంద్ర బాబు**



కళ్యాణదుర్గం (చైతన్యరథం): గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని..అంతేకాక పేదల కడుపునింపే అన్నాక్యాంటీన్ కూడ మూసేసారని అలాంటి చేతకాని ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. త్వరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. పట్టణంలో స్థానిక ఆర్.అండ్.బి. అతిథి గృహం ముందు బళ్ళారి రోడ్డులో ఉన్న అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన అమిలినేనీ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అలానే పేదలకు అన్నం పెట్టే ఈ అన్నా క్యాంటీన్ ను కూడ ఆపేసిన చేతకాని ప్రభుత్వం అన్నారు. సీఎంగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన 24 గంటల్లోనే చరిత్రలో నిలబడిపోయే 5 సంతకాలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అందులో ఒకటి అన్నా క్యాంటీన్ పునఃప్రారంభం ఫైల్ పై సంతకం చేయటం చాలా సంతోషం అదే విధంగా మన కళ్యాణదుర్గం లో ఉన్న ఈ అన్నా క్యాంటీన్ ను వచ్చే జులై చివర్లో కాని ఆగస్టు మాసంలో కానీ పూర్తి చేసి పేదలకు అన్నం పెట్టే కార్యక్రమం త్వరలోనే మొదలు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బాబు మాట చెప్పాడంటే... చేస్తాడంతే

**- తొలి సంతకాలపై కావలిలో శ్రేణుల ఆనందోత్సహాలు**

కావలి (చైతన్యరథం): బాబు మాట చెప్పా డంటే... చేస్తాడంతే నని ముఖ్యమంత్రిగా పదవీ స్వీకరణ చేసిన వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ గణన వంటి ఐదు కీలక దస్త్రలపై మొదటి సంతకాలు చేయడం సంతోషంగా ఉందని టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టీడీపీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. నిరుద్యోగు యువత ఐదేళ్ల కష్టాలను తీర్చేలా ఏకంగా 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటన చేయడం హర్షణీయమన్నారు. వైసీపీ పాలనలో అధోగతిపాలైన రాష్ట్రం... చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసు కున్న అనం తరం అభివృద్ధి వైపు పరుగులు తీయడం ఖాయమన్నారు. అభి వృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పరిపాలన ఉండబో తుందని, రాష్ట్రం లో శాంతిభద్రతలు అదుపులో ఉండటంతో పాటు రాష్ట్రానికి అన్ని విధాలుగా మేలు జరుగుతుందన్నారు.



చైతన్యరథం

# పేదల ఇళ్ల మాటున ప్రకాష్ రెడ్డి దోపిడీ కనిపిస్తోంది

- ఆయన చెప్పే మాటలకు.. వాస్తవానికి చాలా తేడా ఉంది
- అన్ని లెక్కలు బయటకు తీస్తాం.. పేదలకు న్యాయం చేస్తాం
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్ష



**రాప్తాడు (చైతన్యరథం):** గత ఐదేళ్లలో పేదల ఇళ్ల మాటున కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన ఈ అవినీతి లెక్కలను బయటకు తీస్తామని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం రోజున ఆమె అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్, గృహ నిర్మాణ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉదయం పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశమై.. నియోజకవర్గంలో నిధులు ఉండి పనులు చేయని రోడ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ, జిల్లాపరిషత్, నాబార్డ్ నిధులతో మంజూరైన రోడ్ల వివరాల గురించి ఆరా తీశారు. పంచాయతీ రాజ్ శాఖ నుంచి డైరెక్టు గా మంజూరైన రోడ్లు ఎన్ని నిధులు ఎంత వరకు ఉన్నాయన్నది తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్ సెస్ నిధుల గురించి కూడా ఆరా తీశారు. పెండింగ్ బిల్స్ ఎన్ని ఉన్నాయన్నది తెలుసుకున్న తర్వాత నిధులు ఉన్న చోట నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినే అవకాశం ఉందని.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**గృహ నిర్మాణాలపై సీరియస్ ఫోకస్**

రాప్తాడు నియోజకవర్గంలో గత ఐదేళ్లలో మంజూరైన ఇళ్ల గురించి పరిటాల సునీత ప్రత్యేకంగా దృష్టి సారించారు. పేదలకు చిరకాల స్వప్నంగా ఉన్న ఇళ్ల విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం, అవినీతి మీద ఆమె సీరియస్ గా ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం గృహ నిర్మాణశాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. అసలు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి.. వాటి నిర్మాణ పరిస్థితి ఏంటి.. అలాగే ఇళ్ల నిర్మాణం కోసం జరిగిన భూసేకరణ గురించి తెలుసుకున్నారు. ఇన్ని రోజులు నియోజకవర్గంలో పాతిక వేలకు పైగా ఇళ్లు నిర్మించారని గొప్పలు చెప్పుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు.

వాస్తవంగా నియోజకవర్గానికి గత ఐదేళ్లలో మంజూరైన ఇళ్లు 15445 కాగా.. ఇందులో పూర్తైన ఇళ్లు కేవలం 6169 మాత్రమే ఉన్నాయన్నారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్లు 4186 ఉంటే.. అసలు ఇంకా పునాది కూడా పడని ఇళ్లు 5090 ఉన్నాయన్నారు. కానీ ప్రకాష్ రెడ్డి తన రాక్రీట్ సంస్థ ద్వారా వందల కోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడ్డారన్నారు. పేదల ఇళ్ల మాటున ఆయన చేసిన అవినీతి ఇప్పటి వరకు బయటకు రాకుండా చూశారని.. కానీ వాటి లెక్కలన్నీ మేము తేలుస్తామన్నారు. హౌసింగ్ శాఖ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తే... ఒక మహిళా అధికారిని విచారణ అధికారిగా నియమించారన్నారు. ఆమె ఇచ్చిన రిపోర్ట్ ఏమైందంటే.. ఇప్పటి వరకు సమాధానం చెప్పే వారు కూడా లేరన్నారు. నియోజకవర్గంలో ఇళ్లు పూర్తి కాకుండానే కోట్లలో బిల్లులు మంజూరు చేసిన విషయం బయటపడుతోందన్నారు. సిమెంట్ టన్నులకొద్దీ వైసీపీ నేతల స్వప్రయోజనాలకు చేరిందని.. త్వరలోనే వీటి గురించి అన్ని వివరాలు బయటకు తీస్తామన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న అసలైన నాయకుడు మా చంద్రన్న

- మాట తప్పను మడమ తిప్పను అని చెప్పే సైకోలు ఇటు చూడండి
- ప్రజాసేవే మాకు ముఖ్యమని నిరూపించిన చంద్రబాబుకు ధన్యవాదాలు



**పామర్రు (చైతన్యరథం):** ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని నమ్మి పాటించే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని చంద్రబాబు ఐదు హామీలపై సంతకంతో నిరూపించామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. ఈ మేరకు అయ్యంకి, పెదపూడి, కూచిపూడి పెదశనగల్లు, బట్లపెనుమర్రు గ్రామాలలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి అనంతరం కుమార్ రాజా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 16,347 ఉపాధ్యాయ నియామకాల కోసం మెగా డీఎస్సీ ఫైల్ పై మొదటి సంతకం పెట్టారు. ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండవ సంతకం చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.4వేలకు పెంపుపై మూడవ సంతకం చేసారు. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరణపై నాల్గవ సంతకం చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా వారిలోని నైపుణ్యాలను గుర్తించడం కోసం స్కిల్ సెన్సెస్ దస్త్రంపై ఐదవ సంతకం చేయడం చంద్రబాబు దర్శని కథకు నిదర్శనం అన్నారు. జగన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదు సంవత్సరాలు నెట్టుకొచ్చాడు. ఐదేళ్లలో ఒక డీఎస్సీ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. యువతకు ఉద్యోగాలు లేవు ఉపాధి అవకాశాలు లేవు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను కూడా ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారు . కానీ మాకు, మా నాయకుడికి ప్రజలు ప్రజా సంక్షేమమే ధ్యేయం. అందుకే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ తొలిరోజే సంతకాలు చేసి తన దార్శనీకతను నిరూపించుకున్నారని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్,మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, మండల కార్యదర్శి తులసీదాస్,చలమలశెట్టి శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు వీర్ల నరేష్,తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న చంద్రన్న

- మెగా డీఎస్సీపై తొలిసంతకం చేయడం హర్షణీయం
- ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న లోకేష్ కు రావిపాటి సాయికృష్ణ ప్రత్యేక అభినందనలు



**అమరావ తి (చైతన్యరథం):** మెగా డీఎస్సీ పై తొలిసంతకంతో ఏపీ యువతకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలబెట్టు కున్నారని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాడు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలిసంతకం చేసి 16,347 పోస్టుల విడుదలకు ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమని పేర్కొన్నారు. నిరుద్యోగులకు అండగా ఉండేందుకు నిరుద్యోగభృతి రూ.3 వేలు ఇచ్చే హామీని కూడా త్వరలోనే చేపడతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) వంటి కీలక శాఖలకు బాధ్యతలు స్వీకరించబోతున్న మంత్రి నారా లోకేష్ని శుక్రవారం తెలుగుయువత నేత సాయికృష్ణ ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సాయికృష్ణ మాట్లాడుతూ... మెగా డీఎస్సీ విడుదల చేస్తామని గతంలో వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు నిరుద్యోగులను దగా చేసిందని, ఎన్నికల ముందు హడావిడిగా కేవలం 7500 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి రాజకీయ లబ్ధిపొందాలనే ప్రయత్నం చేసి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవా చేశారు. కానీ చంద్రబాబు మాత్రం ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే మెగా డీఎస్సీపై తొలిసంతకం చేసి నిరుద్యోగు పక్షపాతిగా నిలిచారని అన్నారు. నిరుద్యోగుల పాలిట ద్రోహిగా గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చరిత్రలో మిగిలిపోవడం ఖాయమన్నారు. తొలి ఐదు సంతకాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేయబోతున్నాయని, అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ చేసిన సంతకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ గణన వంటి పథకాలు ప్రజలకు మేలు చేకూర్చుతాయని సాయికృష్ణ స్పష్టం చేశారు.

## ప్రజా పరిపాలనకు శ్రీకారం చుట్టిన చంద్రన్న

- తొలి ఐదు సంతకాలు చారిత్రాత్మకం
- హర్షం వ్యక్తం చేసిన తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

**తాడికొండ (చైతన్యరథం):** ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే చేపట్టిన తొలి ఐదు సంతకాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయని తాడికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. గడిచిన ఐదేళ్లలో నిరుద్యోగులకు కుచ్చుటోపి పెట్టిన జగన్మోహన్ రెడ్డికి తాజాగా చంద్రబాబు ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ ఒక చెంప దెబ్బలాంటిదన్నారు. నిరుద్యోగులు ఐదేళ్ల పాటు తమ విలువైన సమయాన్ని కోల్పోయారని, నిరుద్యోగుల ఆశలను నెరవేర్చడమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజల ఆస్తిని కబ్జా చేసేందుకు తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దు చేయడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.200గా ఉన్న పెన్షన్ ఒకేసారి రూ.1000కి పెంచిన చంద్ర బాబు... గతంలోనే రూ.2 వేలకు పెంచారని అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రూ.2 వేల పెన్షన్ ను రూ.3 వేలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని, అదే చంద్రబాబు పదవి చేపట్టిన వెంటనే రూ.3 వేలుగా ఉన్న పెన్షన్ ను ఒకేసారి రూ.4 వేలకు పెంచారని అన్నారు. పేదలకు పట్టెడు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ అన్నార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. యువతకు చదువుతో పాటు వృత్తి నైపుణ్యం కోసం స్కిల్ సెన్సెస్ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని ప్రజలు భావిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అనాలోచిత, కక్షపూరిత నిర్ణయాలతో అభివృద్ధిలో రాష్ట్రాన్ని 50 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లిన జగన్‌రెడ్డి దుష్ట పరిపాలనకు చరమగీతం పాడిన రాష్ట్ర ప్రజానీకానికి తెనాలి శ్రావణ్ కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే కూటమిపై ఉన్న నమ్మకంతో ప్రజలు అధికారాన్ని ఇస్తే... చంద్రబాబు ప్రజాపా లనకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ సమావేశంలో కంచర్ల శివరామయ్య, నూతలపాటి రామారావు, దామచర్ల శ్రీనివాసరావు, గుంటుపల్లి మధుసూధనరావు, నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, మేళం సైదయ్య, రావిపాటి సాయికృష్ణ పాల్గొన్నారు.






సీఎంగా చంద్రబాబునాయుడు చేసిన తొలి ఐదు సంతకాలపై హర్షం వ్యక్తం చేస్తూ శ్రేణులతో కలిసి సంబరాలు చేపట్టిన మంత్రాలయం టీడీపీ ఇన్ ఛార్జ్ ఎన్. రాఘవేంద్రరెడ్డి

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం హర్షణీయం

**- వినుకొండలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన న్యాయవాదులు**



వినుకొండ (చైతన్యరథం): గతంలో వైసీపీ ప్రభుత్వం తీసు కొచ్చిన వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు రెండో సంతకం చేయడం సంతో షంగా ఉందని వినుకొండ బార్ అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం వినుకొండ కోర్టు మెయిన్ గేట్ వద్ద సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పలువురు న్యాయవాదులు పాలాభిషేకం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పట్టణంలో కూటమికి సంబందించిన రాజకీయ పార్టీ నాయుకులు అందరూ కూడ పాల్గొని విజయవంతం చేశారు.

## ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ పై తొలి సంతకం

**- తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ**



మదనపల్లి (చైతన్యరథం): అతలాకుతల మైన ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి పొలిటికల్ లెజెండ్ నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకొని తొలి సంతకం డీఎస్సీ పైన చేశా రని సందర్భంగా మదనపల్లి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో బాకువని తోపు లోని దోబీఘాట్ అమ్మవారి దేవాలయం నందు 501 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడుకి వేంకటే శ్వరుని సంపూర్ణ ఆశీస్సులు ఉండాలని రాష్ట్రానికి పూర్వవైభోగం రావా లని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అసెంబ్లీ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ, ప్రణయ్ రాయల్, జశ్వంత్, కరుణాకర్, విగ్నేష్, నిఖిల్,సాయి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదు సంతకాలతో ప్రజారంజిక పాలన

# ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**- హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

జగ్గంపేట (చైతన్యరథం) : ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి చెప్పి ప్రజల జీవితలలో వెలుగులు నింపేందుకే ఐదు సంవత్సరాల పరిపాలన సాగుతుంది అనడానికి నిదర్శనం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజలకు, సామాన్యులకు, విద్యార్థులకు, అందరికీ మేలు చేకూరే విధంగా ఆయన చేసిన ఐదు సంతకాలు అని జ్యోతుల నెహ్రూ జగ్గంపేట పార్టీ కార్యాలయంలో హర్షం వ్యక్తం చేశారు. ముందుగా మొట్టమొదటి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టి 16 వేల పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టడం జరిగిందని రెండవ సంతకం ప్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేసిన ల్యాండ్ టైటిల్ ఆక్ట్ రద్దు చేసే విధంగా పెట్టడం జరిగింది. మూడో సందర్భంగా సామాజిక పెన్షన్లు 4000 రూపాయలు వృద్దులకు వితంతువులకు, 6000 రూపాయలు దివ్యాంగులకు, 15వేల రూపాయలు మంచానికి పరిమితమైన వారికి ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుని సంతకం పెట్టడం జరిగింది. నాలుగో నాలుగవ సంతకం అన్నా క్యాంటీన్ పేదలకు ఐదు రూపాయలకే అన్నం పెట్టేందుకు గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాన్ని మళ్లీ పునరుద్ధరించేందుకు పెట్టడం జరిగింది. ఐదవ సంతకం వృత్తివిద్యా నైపుణ్య శిక్షణ పథకం పై పెట్టడం జరిగింది. ఇదేవిధంగా ఐదు సంవత్సరాలు మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని పథకాలను అమలు చేయుటమే కాకుండా రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చి దిద్దుతామని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మంచి అనుభవం కలిగిన వ్యక్తులతో పాటు యువతకు



అవకాశం కల్పించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే మంత్రి వర్గాన్ని కుర్పు చేయడం జరిగిందని అన్నారు. తనకు మంత్రి పదవి కన్నా తన నియోజకవర్గానికి ఆయన ఇచ్చిన నాలుగు హామీలు విద్య, వైద్యం, త్రాగునీరు, సాగునీరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.

గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల్లో జరిగిన అవినీతిని టిడిపి జనసేన బిజెపి నాయకుల కలయికతో కమిటీని వేసి నిజ నిర్ధారణ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చేస్తానని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాఠం శెట్టి రవి, అన్నవరం రాము, గల్లా రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాలలో నాయకులు, కార్యకర్తలు

**- సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ఐదు సంతకాలపై హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్ల పంపిణీ**

**నెల్లూరు (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి, అన్న క్యాంటీన్ లను పున: ప్రారంభించేందుకు, వృద్దుల పెన్షన్ 3000 నుండి 4000 వేలకు పెంచుతూ, యువత ఉద్యోగ అవకాశాల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఏర్పాటు కోసం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తూ సంతకాలు చేసిన శుభ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ ,టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సంబరాలు చేసి, స్వీట్ లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, మన్నేపల్లి రఘు, 31వ



డివిజన్ కార్పొరేటర్ బత్తల కృష్ణ,19వ డివిజన్ టిడిపి నాయకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, కూకటి హరిబాబు యాదవ్, నందిపాటి శ్యామ్, యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో రానున్న ఐదేళ్ళుస్వర్ణయుగమే !

**- ఐదు సంతకాలతో రాష్ట ప్రజలకు,యువతకు భద్రత, భరోసా**
**- నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి**

కాకినాడ రూరల్ ( చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి ఐదు సంతకాలతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు, రైతులకు, వృద్దులు, వితంతువులు, వికలాంగులకు, నిరుపేదలకు భద్రత, భరోసా కల్పించారని కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు.మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటాలింగ్ యాక్ట్, పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ,స్కిల్ సెన్సస్ ఫైల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంతకాలు చేసిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ వలసపాకల గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి నివాసం లో పార్టీ శ్రేణులు, నియోజక వర్గంలోని ఐదు అంశాలకు సంబంధించి లబ్ధి పొందబోయే లబ్ధిదారులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కో ఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు ముఖ్యమైన ఫైళ్లపై సంతకాలు చేసి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు భద్రత, భరోసా కల్పించారన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు దాదాపు 16,347 టీచర్ల పోస్టుల భర్తీకై డిఎస్సీని నిర్వహించే ఫైల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు శ్రీకారం చుట్టారన్నారు. డిఎస్సీ నిర్వహిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోయిందన్నారు. ప్రజల ఆస్తులకు అభద్రతను కల్పించే విధంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి రెండో సంతకాన్ని చేశారన్నారు. దీని వల్ల రాష్ట్రంలోని





రైతులు, ప్రజలకు వారి ఆస్తులపై పూర్తి భద్రత, భరోసా కల్పించడం జరిగిందన్నారు. సామాజిక భద్రత పథకం క్రింద వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రతి నెల ఇచ్చే ఫించనును కూడా రూ.3 వేల నుండి 4 వేలకు పెంచే ఫైల్ పై ముఖ్యమంత్రి మూడో సంతకం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ మాసం నుండే ఈ పెంపును వర్తింప చేస్తూ ఏప్రిల్, మే . జూన్ మాసాలకు చెందిన రూ.3 వేలను కలుపుకుని జూలై మాసంలో మొత్తం రూ.7 వేలను వృద్ధాప్యపు ఫించనుగా అందజేయనున్నట్లు వారు తెలిపారు. వికలాంగులకు అయితే ప్రస్తుతం ఇచ్చే రూ.3 వేలను రూ.6 వేలకు పెంచడం జరింగిందన్నారు. జూలై 1 నుండి ఇళ్ల వద్దే ఫించన్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను పునరుద్దరిస్తూ ముఖ్యమంత్రి నాలుగో సంతకం చేయడం జరిగిందన్నారు. ఉదయం టిఫిన్ రూ.5/-, మధ్యాహ్న భోజనం రూ.5/- లకు మరియు రాత్రి భోజనం రూ.5/- లకు అందజేయడం జరుగుతుందన్నారు. తమిళనాడు రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు పర్చిన అమ్మ క్యాంటీన్లను నూతనంగా వచ్చిన ప్రభుత్వం కొనసాగిస్తుంటే మన రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసివేసిందని విమర్శించారు. అదే విధంగా నిరుద్యోగ యువత అభిరుచికి అనుగుణంగా వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారి ఉద్యోగ, ఉపాధి అవకాశలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో స్కిల్ సెన్సస్ పథకాన్ని అమలు పర్చే ఫైల్ పై ముఖ్యమంత్రి ఐదో సంతకం చేసి నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భద్రత, భరోసా కల్పించారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీపై మంచి భరోసాతో పెద్ద ఎత్తున ఓట్లు వేసి మంచి మెజారిటీతో గెలిపించారన్నారు. ప్రజల తమ ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని ఏమాత్రము ఒమ్ము చేయకుండా మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ముఖ్యమంత్రి ఫించనును రూ.2 వేల నుండి రూ. 3 వేలకు పెంచుతామని, పెంచిన రూ.1,000/- లకు సొమ్మును విడతలు వారీగా ఐదు ఏళ్లలో పెంచగా తమ ప్రభుత్వం ఒకే సారి రూ.1,000/- ను పెంచడమే కాకుండా ఏప్రిల్ నుండి అమల్లోకి తేవడం జరిగిందన్నారు.రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు.అనంతరం పార్టీ నాయకులు ,కార్యకర్తలు,లబ్ధిదారులకు స్వీట్లు, పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైనాలో మీ టూ ఉద్యమం

*- మహిళా జర్నలిస్టుకు ఐదేళ్ల జైలు శిక్ష -*



బీజింగ్: ప్రభుత్వంపై ధిక్కార స్వరం వినిపించే వ్యక్తులు, సంస్థలపై చైనా ఉక్కుపాదం మోపుతూనే ఉంది. ఈ క్రమంలో మీటూ ఉద్యమంలో భాగంగా మహిళా హక్కులపై విస్తృత ప్రచారం చేసిన ఓ మహిళా జర్నలిస్టుకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా లక్ష యువాన్ల (సుమారు రూ.11.5లక్షలు) జరిమానా వేసినట్లు సమాచారం. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడంతోపాటు అధికారాల అణచివేతను ప్రోత్సహిస్తున్నారనే అభియోగాలు మోపింది. ఈ కేసులో మహిళా జర్నలిస్టుతోపాటు మరో సామాజిక కార్యకర్తకు మూడున్నరేళ్ల శిక్ష విధించింది. ప్రపంచవ్యాప్తంగా మీటూ ఉద్యమం కొనసాగిన వేళ. చైనాలోనూ పలు కేసులు వెలుగుచూశాయి. ఛ

ఆ దేశంలోనే ప్రముఖ యూనివర్సిటీలో పీహెచ్‌డీ సూపర్‌వైజర్... లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఓ యువతి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. వీటిని హువాంగ్ షియేకిన్ అనే ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ స్థానికంగా విస్తృత ప్రచారం చేశారు. ఈ క్రమంలోనే ఆమెతోపాటు మరో సామాజిక వేత్త వాంగ్ జియాన్‌బింగ్‌లు సెప్టెంబర్ 2021 నుంచి కనిపించకుండా పోయారు.

అప్పుడే చైనా అధికారులు వారిని అరెస్టు చేసినట్లు సమాచారం. కార్మిక హక్కులపై పోరాటం చేసే వాంగ్... లైంగిక వేధింపులు ఎదుర్కొన్న ఎంతోమంది మహిళలకు బాసటగా నిలిచారు. ఈ కేసు సెప్టెంబర్ 2028లో విచారణకు రాగా... తాజాగా వారికి శిక్ష ఖరారైనట్లు హువాంగ్, వాంగ్ మద్దతుదారులు వెల్లడించారు. హువాంగ్‌కు ఐదేళ్ల శిక్ష పడిందని... సెప్టెంబర్ 18, 2028న విడుదలవుతారని తెలిపారు. కాగా వాంగ్‌కు మాత్రం మూడున్నరేళ్ల శిక్ష ఖరారైనట్లు సమాచారం. ఇదిలాఉంటే, ప్రభుత్వంపై ధిక్కారస్వరం వినిపించే అనేకమందిని చైనా నిర్బంధిస్తోన్న విషయం తెలిసిందే. 2015లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా కరపత్రాలు పంచిన అనేకమంది మహిళలను అరెస్టు చేసిన ఘటనలూ ఉన్నాయి.

# కృత్రిమ మేధ వినియోగంలో జాగ్రత్తలు అవసరం: పోప్ ఫ్రాన్సిస్



రోమ్: కృత్రిమ మేధను. అభివృద్ధి చేసే. వినియోగించే క్రమంలో మానవాళి గౌరవమర్యాదలను ప్రధానంగా దృష్టిలో ఉంచుకోవాలని జీ1 దేశాలకు పోప్ ఫ్రాన్సిస్ పిలుపునిచ్చారు. ఏఐ వంటి శక్తిమంతమైన సాంకేతికత... మానవ సంబంధాలను యాంత్రికంగా మార్చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈనేపథ్యంలో ఏఐని సద్వినియోగం చేసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. చాట్‌జీపీటీ వంటి రూపాల్లో కృత్రిమ మేధ కొత్త పుంతలు తొక్కుతున్న వేళ. దాని ప్రయోజనాలు, పొంచిఉన్న ముప్పుల గురించి మాట్లాడిన ఆయన... జీ7 శిఖరాగ్ర సదస్సును ఉద్దేశించి ప్రసంగించిన తొలి పోప్‌గా చరిత్రకెక్కారు. "మానవజాతికి సంబంధించిన నిర్ణయాలు యంత్రాలు కాకుండా... ఎల్లప్పుడూ మనుషులే తీసుకునేలా ఏఐని కట్టడి చేయడంలో నేతలు చొరవ చూపాలి. ఏఐ నిర్ణయాలపై మనుషుల నియంత్రణ అవసరం. కృత్రిమ మేధకు పగ్గాలు వేసేందుకు ముందుకొస్తున్న దేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చేతులు కలిపేందుకు ఈ సదస్సును ఒక అవకాశంగా తీసుకోవాలి" అని పోప్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా దేశ విదేశీ నేతలను పోప్ పలకరించారు. అంతకుముందు ఆయన... వాటికన్ సిటీలో 100 మందికిపైగా హాస్యనటులకు ఆతిథ్యం ఇచ్చారు. కనీసం ఒకరి పెదవులపై చిరునవ్వును తీసుకొచ్చినా... ఆ భగవంతుడినీ నవ్వించినట్లేనని చెప్పారు.

# జెలెన్‌స్కీతో మోదీ భేటీ



ఇటలీ: లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారి విదేశీ పర్యటనకు వెళ్లిన ప్రదాని నరేంద్రమోదీ వరుస సమావేశాలతో బీజీగా ఉన్నారు. ఇటలీ వేదికగా జరుగుతోన్న జీ7 దేశాల సదస్సులో భారత్ ఆహ్వానిత దేశంగా పాల్గొంది. ఈసందర్భంగా జీ7 దేశాల అధినేతలతో ఆయన వరుస ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొంటున్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్‌తో సంభాషించారు. అలాగే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మోదీ మధ్య కూడా భేటీ జరిగింది. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం విషయంలో పశ్చిమదేశాల ఒత్తిడిని అధిగమించి, భారత్ స్వతంత్ర వైఖరిని ప్రదర్శించింది. చర్చలు, దౌత్యమార్గాల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచిస్తూనే.. రష్యా వ్యతిరేకంగా ఐరాసలో జరిగిన ఓటింగ్‌కు పలుమార్లు దూరంగా ఉంది. ఇదిలాఉంటే. ప్రస్తుత సమావేశంలో పుతిన్ సేనలతో జరుగుతోన్న ఘర్షణకు సంబంధించి పలు అంశాలను మోదీకి జెలెన్ స్కీ వివరించినట్లు సమాచారం. ఇక ఈ జీ7 సదస్సులో ఈ యుద్ధం గురించే చర్చ జరిగింది. ఫ్రీజ్ చేసిన రష్యన్ ఆస్తుల్ని ఉపయోగించి ఉక్రెయిన్‌కు 50 బిలియన్ల డాలర్ల రుణం ఇచ్చేందుకు అమెరికా ప్రతిపాదన చేసింది. దీనికి సభ్యదేశాలు తమ అంగీకారం తెలిపాయి. రక్షణ, అంతరిక్ష విద్య, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా మోదీ, మేక్రాన్ చర్చలు జరిపారు. దాంతోపాటు పలు కీలక విషయాలపై తమ మధ్య చర్చ జరిగినట్లు మోదీ వెల్లడించారు.

# నేతలందరూ ఒకవైపు.. అమెరికా అధ్యక్షుడు మరో వైపు

*- వైరల్‌గా మారిన బైడెన్ వీడియో*



అపూలియా: ఇటలీలోని అపూలియా ప్రాంతంలో జీ సదస్సు జరుగుతోంది. ఈ గ్రూప్ సభ్య దేశాల అధినేతలతో పాటు పలు ఆహ్వానిత దేశాల నాయకులు దీనికి హాజరయ్యారు. మన ప్రధాని నరేంద్రమోదీ కూడా గురువారం రాత్రే ఇటలీలో అడుగుపెట్టారు. ఈ అంతర్జాతీయ సదస్సులో తన వ్యవహార్శైలితో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇంతకీ ఏం జరిగిందంటే? జీ1కి వచ్చిన నేతలంతా గ్రూప్ ఫొటోకు పోజు ఇచ్చారు. ఆ సమయంలో బైడెన్ మాత్రం నేతలు ఉన్నవైపు కాకుండా మరోవైపు తిరిగి, ఎవరికోసమో వెతుకుతున్నట్టుగా ముందుకు వెళ్లారు. అలాగే ఎవరితోనో మాట్లాడుతూ కనిపించారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే ఆ నిల్చున్న వైపు ఎవరూ లేరు. ఎంతసేపటికీ ఆయన గ్రూప్ ఫొటో దిగేందుకురాకపోవడంతో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ వెళ్లి ఆయన్ను తీసుకువచ్చారు. దీంతో 81 ఏళ్ల బైడెన్ నేతలతో కలిసి ఫొటో దిగారు. ఈ ఘటనను వీక్షించిన నెటిజన్లు ఆశ్చర్యపోయారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై అనుమానాలు వ్యక్తం చేశారు.కొన్నాళ్ల క్రితం వైట్‌హౌస్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో అధ్యక్షుడి ప్రవర్తన ఇలాగే ఉంది. ఆయన చుట్టూ ఉన్నవారంతా అక్కడ వినిపిస్తున్న సంగీతానికి తగ్గట్టుగా కాలుకదుపుతుంటే. బైడెన్ మాత్రం కొంతసేపు అలాగే నిల్చుండిపోయారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ ఇలాంటి దృశ్యాలు ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీకి అస్త్రాలుగా మారుతున్నాయి. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో లోపాలను గుర్తించినట్లు గతంలో ఒక నివేదిక విడుదలైన సంగతి తెలిసిందే. అధ్యక్షుడి జ్ఞాపకశక్తి చాలా "మసకగా, "మబ్బు"గా ఉందని నివేదిక పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను సైతం ఆయన గుర్తుకు తెచ్చుకోలేకపోయారని తెలిపింది. కుమారుడు బ్యూ బైడెన్ ఎప్పుడు చనిపోయారనే విషయమూ జ్ఞప్తికి రాలేదని పేర్కొంది. ఉపాధ్యక్షుడిగా పనిచేసిన కాలం కూడా గుర్తులేదని తెలిపింది. ఈ నివేదికను ఆయన తీవ్రంగా ఖండించారు. అయితే ఇవన్నీ డెమోక్రాటిక్ పార్టీకి ఇబ్బందికరంగా మారాయి.

# నన్ను ఇబ్బందుల్లోకి నెట్టొద్దు: అమెరికా విదేశాంగశాఖ మంత్రి



వాషింగ్టన్: టీ70 ప్రపంచ కప్‌లో అతిథ్య దేశం అమెరికా చేతిలో పాకిస్థాన్ అనూహ్యంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. దీనిపై అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్‌కు ఓ ప్రశ్న ఎదురైంది. దాంతో మిల్లర్, పాత్రికేయులకు మధ్య సరదా సంభాషణ చోటుచేసుకుంది. పాక్‌పై అమెరికా విజయానికి స్పందించాలంటూ మిల్లర్‌ను ఒక రిపోర్టర్ ప్రశ్నించారు. దానికి ఆయన సరదాగా బదులిచ్చారు. "నాకు పెద్దగా తెలియని అంశాలపై మాట్లాడేందుకు ప్రయత్నించిన ప్రతిసారి ఇబ్బందుల్లో పడుతుంటాను. ప్రస్తుతం మీరు అడిగిన పాకిస్థాన్ క్రికెట్ టీమ్ అంశం కూడా ఆ కేటగిరీలోనిదే" అంటూ తనను ఆ విషయంలోకి లాగొద్దన్నట్లు సమాధానం ఇచ్చారు. క్రికెట్‌కు అంతర్జాతీ యంగా విశేష ఆదరణ ఉన్నప్పటికీ... ఆయన మాత్రం సమాధానం చెప్పలేకపోయారు. భారత్, పాక్ వంటి దేశాల మాదిరిగా కాకుండా అమెరికా ఇప్పుడిప్పుడే క్రికెట్ వైపు ఆసక్తి పెంచుకోవడమే అందుకు కారణం. దానిలో భాగంగానే టీ20 వరల్డ్ కప్‌నకు ఆతిథ్యం ఇస్తోంది. అంతేగాకుండా ఆ జట్టు క్రికెటర్లు తమ ఆటతో ఆకట్టుకుంటున్నారు. యూఎస్ఏతో జరిగిన మ్యాచ్‌లో పాక్ సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 20 ఓవర్లలో 159/1 స్కోరు చేయగా... అనంతరం లక్ష్య ఛేదనలో యూఎస్ఏ కూడా 159/8 స్కోరుతో సమం చేసింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లింది. అయితే, పాక్ బౌలర్ ఆమిర్ మేసిన ఈ ఓవర్‌లో యూఎస్ఏ 18 పరుగులు సాధించింది. ఏడు పరుగులు వైడ్ల రూపంలోనే రావడం గమనార్హం. ఇదే తమ జట్టు ఓటమికి ప్రధాన కారణమని పాక్ అభిమానులు నిరాశ చెందారు. అనంతరం లక్ష్య ఛేదనలో పాక్ 18 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో పాక్‌పై అద్భుత బౌలింగ్‌తో 'సూపర్ ఓవర్ విక్టరీని యూఎస్ఏకు అందించిన ముంబయి కుర్రాడు సౌరభ్ నేత్రావల్కర్ పేరు మారుమోగిపోయింది. భారత్, పాకిస్థాన్, యూఎస్ఏ, ఐర్లాండ్, కెనడా... గ్రూప్ - 4లో తలపడుతున్న జట్లు. ఇప్పటికే వరుస విజయాలతో భారత్ అగ్రస్థానంలో ఉండగా... రెండు విజయాలతో అమెరికా రెండో స్థానంలో కొనసాగుతోంది.

# అలా జరిగితే కాల్పుల విరమణ పాటిస్తాను: పుతిన్



మాస్కో: గత రెండేళ్లకు పైగా ఎలాంటి ముగింపు లేకుండా ఉక్రెయిన్-రష్యా యుద్ధం జరుగుతోంది. ఈ తరుణంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణకు ఆదేశిస్తానంటూ ఉక్రెయిన్‌కు ఆఫర్ ఇచ్చారు. అయితే అందుకు రెండు షరతులు విధించారు. రష్యా విదేశాంగ శాఖ కార్యాలయంలో పుతిన్ మాట్లాడుతూ... "మేం వెంటనే కాల్పుల విరమణ చేస్తాం" అని అన్నారు. కాల్పుల విరమణకు ఆదేశాలతో పాటు చర్చలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తమ స్వాధీనంలో ఉన్న నాలుగు ప్రాంతాల్లో బలగాలను ఉపసంహరించుకోవాలని, నాటోలో చేరాలన్న ఆలోచనను విరమించుకోవాలని కీవ్‌కు షరతు విధించారు. తుది పరిష్కారం కోసం ఈ ప్రతిపాదన తెచ్చినట్లు, ఎలాంటి ఆలస్యం లేకుండా చర్చలు ప్రారంభిస్తామని చెప్పారు. అయితే ఒకవైపు జీ దేశాలు ఇటలీలో సమావేశమైన తరుణంలో ఈ ప్రకటన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉక్రెయిన్‌కు చెందిన డొనెట్స్క్, లుహాన్స్క్, ఖేర్సన్, జపోరిజియా ప్రాంతాలు తమ దేశంలో విలీనమైనట్లు గతంలో రష్యా ప్రకటించింది. అయితే, ఈ చర్యను ఉక్రెయిన్, పశ్చిమదేశాలు ఖండించాయి. రష్యా దళాలు ఆక్రమించి విలీనం చేసుకున్న ఆ నాలుగు ప్రాంతాలతో పాటు 2014లో స్వాధీనం చేసుకున్న క్రిమియాను కూడా వదిలివెళ్లాలని ఉక్రెయిన్ డిమాండ్ చేస్తోంది. ప్రస్తుతం నాటోలో చేరే దిశగా అడుగులు వేస్తోన్న తరుణంలో... రష్యా ఇచ్చిన ఆఫర్ ఉక్రెయిన్‌కు రుచించకపోవచ్చు.